జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
# ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi
సంపుటి :04 సంచిక :98 పేజీలు 8 వెల : 5 శనివారం 03 జనవరి 2026

విలేకరులు కావలెను
తెలుగు పత్రికా రంగంలో
మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ఉదయం తెలుగు దినపత్రికకు మరియు UM TV కేబుల్ Tv చానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ల నందు పనిచేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు నియోకవర్గాల వారిగా ఆర్.సి.ఇన్‌చార్జిలు మండలాల వారిగా విలేకరులు కావలెను
జాతీయ దినపత్రిక ఉదయం న్యూస్
UM TV
Contact : 94401 40418, 63038 17489




# రాజముద్రతో అన్నదాతలకు పట్టాదారు పాసుపుస్తకాలు

### 22 లక్షల కొత్త పాసుపుస్తకాల పంపిణీ మొదలు

### పంపిణీపై మంత్రులతో బాబు టెలికాన్ఫరెన్స్

అమరావతి: రాజముద్రతో అన్నదాతలకు పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ నూతన సంవత్సర కానుక అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఎన్నికల సమయంలో హామీ ఇచ్చినట్లుగానే రాజముద్రతో కొత్త పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీకి శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు. రీ సర్వే పూర్తన గ్రామాల పరిధిలో 22 లక్షల కొత్త పాసుపుస్తకాల పంపిణీని ప్రారంభించామని పేర్కొన్నారు. జనవరి 2వ తేదీ నుంచి 9వ తేదీ వరకు పాసు పుస్తకాలు పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పుకొచ్చారు. ఏపీ వ్యాప్తంగా పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీపై ముఖ్యమంత్రి శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో టెలీకాన్ఫరెన్స్ ద్వారా మంత్రులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రికి రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ వివరించారు. ఈ సందర్భంగా మత్రులకు సీఎం చంద్రబాబు పలు కీలక అంశాలపై దిశానిర్దేశర చేశారు. పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఒకరోజు పాల్గొంటానని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో నాటి సీఎం జగన్ మోహన్ రెడ్డి ఫొటోలతో భూమి హక్కు పత్రాలను పంపిణీ చేశారని ధ్వజమెత్తారు. నాటి ప్రభుత్వ చర్యలపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేశారని అన్నారు. తాము అధికారంలోకి రాగానే రీ సర్వే చేసి తప్పులను సరిదిద్ది కొత్త పాసుపుస్తకాలు ఇస్తామని హామీ ఇచ్చామని ప్రస్తావించారు. ఇవాళ ఏపీ వ్యాప్తంగా ఎమ్మెల్యేలు, మంత్రుల చేతుల మీదుగా పట్టాదారు పాసుపుస్తకాలను



పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. వేలాది గ్రామాల్లో సంబరంగా పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ మొదలైందని తెలిపారు. జగన్ బొమ్మతో ఉన్న పాసు పుస్తకాల స్థానంలో రాజముద్ర ఉన్న వాటిని పంపిణీ చేస్తోండటంతో ప్రజల నుంచి సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. గత ప్రభుత్వ తప్పిదాలతో ప్రతి గ్రామంలో రెవెన్యూ సమస్యలు ప్రజలను పట్టిపీడిస్తున్నాయని అన్నారు. వివాదాలు లేని స్థలాలను కూడా రీ సర్వే పేరుతో అడ్డదిడ్డంగా చేసి వివాదాస్పదం చేశారని మండిపడ్డారు. భూమే ప్రాణంగా బతికే రైతన్నలకు భూ సమస్యలు లేకుండా చేయడం మన లక్ష్యమని చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వం అసంబద్ధంగా తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుతో ప్రజలకు అభద్రతను దూరం చేశామని తెలిపారు. నేడు పాసుపుస్తకాల పంపిణీ ప్రతి ఇంట్లో కొత్త సంతోషాన్ని తెస్తోందని అన్నారు. పాసుపుస్తకాలపై తమ బొమ్మలకు నాటి పాలకులు రూ.22 కోట్లు ఖర్చు చేశారని ఆరోపించారు. ప్రజలకు భూ వివాదాలు లేకుండా చేయడం మన ప్రథమ కర్తవ్యం కావాలని సూచించారు. అధికారులు, మంత్రులు, ఎమ్మెల్యేలు నిర్ధిష్ట సమయాన్ని లక్ష్యంగా పెట్టుకుని పనిచేయాలని ఆదేశించారు. మంత్రులు, జిల్లా కలెక్టర్లు ఈ విషయంలో ఎక్కువగా చొరవ తీసుకోవాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశర చేశారు.




# పెట్టుబడుల సాధనలో ముందంజలో ఆంధ్ర

### బ్యాంక్ ఆఫ్ బరోడా నివేదికపై లోకేశ్ పోస్ట్

పోర్టులు, ఇండస్ట్రియల్ కారిడార్లు, లాజిస్టిక్స్, ఎనర్జీ, డిజిటల్ మౌలిక వసతులపై ఏపీ దృష్టి సారించిందని పేర్కొన్నారు. మ్యాన్‌ఫ్యాక్చరింగ్ రెన్యూవబుల్ ఎనర్జీ, ఎలక్ట్రానిక్స్, డేటా సెంటర్లు, మొబిలిటీ రంగాల్లో ఏపీకి భారీ పెట్టుబడులు వస్తున్నాయని వివరించారు.

అమరావతి: పెట్టుబడుల సాధనలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నెంబర్‌వన్‌గా నిలిచిందని బ్యాంక్ ఆఫ్ బరోడా తాజా నివేదికలో వెల్లడించింది. ఇందుకు సంబంధించిన నివేదికను ప్రస్తావిస్తూ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో మంత్రి నారా లోకేశ్ పోస్ట్ పెట్టారు. ఆంధ్రప్రదేశ్ ముందుకు దూసుకెళ్తుందని అంటూ ఈ విషయాన్ని లోకేశ్ పంచుకున్నారు. 2025-2026 ఆర్థిక సంవత్సరంలో తొమ్మిది నెలల్లోనే దేశవ్యాప్తంగా ప్రకటించిన పెట్టుబడుల్లో 25.3 శాతం ఆంధ్రప్రదేశ్ ఆకర్షించిందని తెలిపారు మంత్రి నారా లోకేశ్. 13.1 శాతంతో ఒరిస్సా, 12.8 శాతంతో మహారాష్ట్రలకు రెండు, మూడు స్థానాలు వచ్చాయని వెల్లడించారు. దేశం మొత్తం పెట్టుబడుల్లో 51.2 శాతం ఈ మూడు రాష్ట్రాలు సాధించాయని వివరించారు. దేశవ్యాప్తంగా పెట్టుబడి ప్రకటనలు 26.6 లక్షల కోట్లు అని ఈ నివేదికలో పేర్కొన్నారు. గత ఏడాదితో పోలిస్తే దేశవ్యాప్తంగా 11.5 శాతం వృద్ధి సాధించిందని చెప్పుకొచ్చారు. వేగవంతమైన నిర్ణయాలు, స్థిరమైన విధానాలే ఏపీ విజయానికి కారణమని తెలిపారు. దేశంలోనే పెట్టుబడులకు కేంద్ర బిందువుగా ఏపీ మారిందని చెప్పుకొచ్చారు. కనెక్టివిటీ, ఫ్రెండ్లీ పాలసీలు కలిగి ఉండటంతోనే ఏపీ తొలి ఎంపికగా మారిందని వెల్లడించారు. భారతదేశ పారిశ్రామిక అభివృద్ధికి ఏపీ రథసారధి అంటూ ఎక్స్‌లో మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు.



# అమరావతిని పట్టించుకోని జగన్

### రాజధాని 29 గ్రామాల్లో మౌలిక సదుపాయల కల్పన

### రాజధాని గ్రామాల్లో పర్యటించిన మంత్రి నారాయణ

అమరావతి: జగన్ హయాంలో అమరావతిని పట్టించుకోలేదని వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ మంత్రి నారాయణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం నేలపాడులో మంత్రి నారాయణ పర్యటించారు. రాజధాని 29 గ్రామాల్లో మౌలిక సదుపాయలను రూపకల్పన చేయనుంది సీఆర్డీఏ. ఈ క్రమంలో నేలపాడు, మల్కాపురం గ్రామాల్లో గ్రామ సభలు ఏర్పాటు చేశారు. నేలపాడు గ్రామంలో మౌలిక సదుపాయాలపై ప్రజాభిప్రాయ సేకరణ గ్రామ సభ నిర్వహించారు. గ్రామ సభలో మంత్రి నారాయణ, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి నారాయణ మాట్లాడారు. రాజధాని పనులు పూర్తిస్థాయిలో కొనసాగుతున్నాయని స్పష్టం చేశారు. రూ.48 వేల కోట్లకు 2019లో టెండర్లు పిలిచామని చెప్పుకొచ్చారు. రూ.9 వేల కోట్ల విలువైన పనులు జరిగాయని వెల్లడించారు. గత ప్రభుత్వం రూ.3000కోట్ల చెల్లింపులను పెండింగ్‌లో పెట్టిందని ఆరోపించారు. గత ప్రభుత్వం వారి కాంట్రాక్టులు కూడా రద్దు చేయలేదని ప్రస్తావించారు. మళ్లీ మన ప్రభుత్వం

అధికారంలోకి వచ్చాక మళ్లీ టెండర్లు పిలిచామని గుర్తుచేశారు. అమరావతిలో వర్షాలతో రెండు నెలలు పనులు జరుగలేదని చెప్పుకొచ్చారు మంత్రి నారాయణ. పనులు జరుగుతున్న ప్రాంతాల లెవెళ్ల ఆధారంగా గ్రామాల రోడ్లు లెవెల్ చేస్తామని వివరించారు. అమరావతిలో అన్ని వసతులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. 2058కి జనాభా ఎంత పెరుగుతోందనే అంచనాతో వర్షపు నీరు, డ్రైన్లు, తాగునీటి వసతి ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు.

# శ్రీకాకుళం జిల్లాకు రైల్వేశాఖ శుభవార్త

### పలు ప్రాజెక్టులకు ఆమోదం

### ఎక్స్ వేదికగా రామ్మోహన్ నాయుడు వెల్లడి



న్యూఢిల్లీ: శ్రీకాకుళం జిల్లా వాసుల దీర్ఘకాలిక రైల్వే డిమాండ్లకు పరిష్కారం లభించినందుకు ఎంతో ఆనందంగా ఉందని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. శ్రీకాకుళం జిల్లాలో వేలాది మంది ప్రయాణికుల సౌలభ్యం కోసం రైల్వే శాఖ.. జిల్లాలోని కీలక రైల్వే స్టేషన్‌లలో హాల్ట్‌లు మంజూరు చేసిందని తెలిపారు. పూరి-అహ్మదాబాద్ ఎక్స్‌ప్రెస్.. ఇచ్ఛాపురం వద్ద, బెరంపురం-విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్.. తిలారు వద్ద, భువనేశ్వర్ - న్యూ విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్.. బారువ వద్ద హాల్ట్‌కు అనుమతిస్తూ రైల్వే శాఖ ఆదేశాలు జారీ చేసిందని చెప్పారు. రైళ్ల నిలుపుదల త్వరలోనే అమల్లోకి వస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర రైల్వేశాఖమంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు రామ్మోహన్ నాయుడు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా ప్రయోజనాన్ని ప్రామాణికంగా తీసుకుని, ఈ అంశంపై ఎంతోకాలంగా నిరంతరం

కృషి చేస్తున్నాను. సానుకూల స్పందన ఇచ్చి సహకరించిన రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్, రైల్వే అధికారులకు కృతజ్ఞతలు. ఈ నిర్ణయం శ్రీకాకుళం జిల్లాకు మెరుగైన రైలు సౌకర్యాలు, అభివృద్ధి దిశగా వేసిన ఒక ముఖ్యమైన అడుగని రామ్మోహన్‌నాయుడు 'ఎక్స్'లో పోస్టు చేశారు.

# ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య జల జగడా

కృష్ణా జలాల పంపిణీకి సంబంధించి గతంలో ఏర్పాటు చేసిన కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్-2 గడువును కూడా కేంద్రం 2026 జూలై వరకు పొడిగించి, వివాదాల పరిష్కారానికి నిరంతర సహకారాన్ని అందిస్తోంది. ఏపీ పునర్విభజన చట్టం 2014లోని సెక్షన్ 84 ప్రకారం ఏర్పడిన అపెక్స్ కౌన్సిల్ నిర్ణయాల మేరకు, ఇప్పుడు ఏర్పాటైన ఈ నూతన కమిటీ క్షేత్రస్థాయిలో ఉన్న జలవివాదాలను లోతుగా అధ్యయనం చేయనుంది.



తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదల పరిష్కారం

ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసిన కేంద్రం

ఇరు రాష్ట్రాల అధికారులకు కమిటీలో చోటు

న్యూఢిల్లీ: తెలుగు రాష్ట్రాల మధ్య దశాబ్ద కాలంగా కొనసాగుతున్న నదీజలాల వివాదాలకు ముగింపు పలికే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య జల జగడాలను పరిష్కరించేందుకు కేంద్ర జలశక్తి శాఖ ఒక ఉన్నత స్థాయి కమిటీని నోటిఫై చేస్తూ నిర్ణయం తీసుకుంది. కేంద్ర జలసంఘం చైర్మన్ నేతృత్వంలో పనిచేసే ఈ కమిటీలో ఇరు రాష్ట్రాల జలవనరుల శాఖకు చెందిన అత్యున్నత స్థాయి అధికారులు సభ్యులుగా ఉండనున్నారు. గత 11 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను సహకార సమాఖ్య స్ఫూర్తితో పరిష్కరించడమే ఈ కమిటీ ప్రధాన లక్ష్యం. ఈ కమిటీ కూర్పును పరిశీలిస్తే, ఇందులో రెండు రాష్ట్రాల నుంచి కీలక ప్రతినిధులకు చోటు కల్పించారు. తెలంగాణ ప్రభుత్వం నుంచి జలవనరుల శాఖ సలహాదారు, ఇరిగేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ, ప్రభుత్వ స్పెషల్ సెక్రటరీ మరియు ఇంజనీర్-ఇన్-చీఫ్ సభ్యులుగా వ్యవహరిస్తారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ తరపున జలవనరుల శాఖ స్పెషల్ సెక్రటరీ, శాఖ సలహాదారు, ఇంజనీర్-ఇన్-చీఫ్ (ఇరిగేషన్) మరియు చీఫ్ ఇంజనీర్లు ప్రాతినిధ్యం వహిస్తారు. వీరితో పాటు కృష్ణా నది యాజమాన్య బోర్డు, గోదావరి నది యాజమాన్య బోర్డు చైర్మన్లు, నేషనల్ వాటర్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ మరియు అచిఅ చీఫ్ ఇంజనీర్లు కూడా ఈ కమిటీలో భాగస్వామ్యులై సాంకేతిక అంశాలను పర్యవేక్షిస్తారు. ఈ కమిటీ ఏర్పాటుకు బీజం జూలై 2025లో ఢిల్లీలో జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో పడింది.

కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ నేతృత్వంలో జరిగిన ఆ సమావేశంలో ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొని తమ అభ్యంతరాలను, వివాదాలను ప్రస్తావించారు. ఆ చర్చల ఫలితంగానే, సమస్యలను సాంకేతికంగా పరిశీలించి పరిష్కార మార్గాలను సూచించేందుకు ఉమ్మడి కమిటీ అవసరమని భావించారు.




2లో..

### ఏడాదిలో మచిలీపట్నం పోర్టు పూర్తి

పోర్టు కనెక్టివిటీ కోసం రోడ్ల నిర్మాణం చేయాలి

ఎంపి బాలశౌరితో కలసి పర్యటించిన మంత్రి కొల్లు



2లో..

### నేడు కొండగట్టుకు డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్

టిటిడి నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

# మూసీ ప్రణాళికపై స్పష్టత ఏదీ



**హైదరాబాద్:** మూసీ ప్రక్షాళనకు ప్రభుత్వం ఎంత ఖర్చు చేస్తుందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రశ్నించారు. మూసీ ప్రక్షాళనకు డబ్బులు ఎక్కడి నుంచి తెస్తున్నారని అడిగారు. ఒకసారి లక్ష కోట్లు అన్నారని.. మరోసారి లక్షన్నర కోట్లు అన్నారని తెలిపారు. మూసీ సుందరీకరణకు ఒరిజినల్ వ్యయమెంత అని నిలదీశారు.రెండో రోజు అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా ప్రశ్నోత్తరాల సమయంలో హరీశ్‌రావు మాట్లాడుతూ.. మూసీ సుందరీకరణ కోసం ఇప్పటివరకు ఎన్ని ఇండ్లు కూల్చివేశారని ప్రశ్నించారు. మూసీ ప్రాజెక్టులో భాగంగా నిర్వాసితులందరికీ ఇండ్లు ఇచ్చారా అని అడిగారు. ప్రాజెక్టు కోసం ఎంత ప్రైవేటు భూమిని సేకరిస్తున్నారని ప్రశ్నించారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం రూ.14.50 లక్షల చొప్పున నిర్వాసితులకు పరిహారం ఇవ్వాల్సి ఉంటుందని గుర్తుచేశారు. అలాగే 200 గజాల ఇంటి స్థలం ఇవ్వాల్సి ఉంటుందన్నారు. మరి నిర్వాసితులకు కేసీఆర్ కట్టిన డబుల్ బెడ్రూం ఇళ్లు ఇచ్చారా అని ప్రశ్నించారు. మూసీలోకి నీళ్లు తీసుకొస్తామని మంత్రి చెప్పారని హరీశ్‌రావు తెలిపారు. రెండున్నర టీఎంసీల గోదావరి జలాలను ఎక్కడి నుంచి తీసుకొస్తున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. మల్లన్న సాగర్ నుంచి తీసుకొస్తున్నారా? లేదా గాలిలో నుంచా అని మండిపడ్డారు. మూసీ ప్రక్షాళనకు ఎంత ఖర్చు పెట్టాలని ప్రభుత్వం అనుకుంటుందో సమాధానం చెప్పాలన్నారు. మూసీలోకి మురుగునీరు రాకుండా బీఆర్ఎస్ ప్రభుత్వంలో 30కి పైగా ఎస్టీపీలు నిర్మించామని, వికారాబాద్‌లో కూడా ఎస్టీపీలు నిర్మించామని తెలిపారు. కానీ అవి ఇప్పుడు పనిచేయడం లేదన్నారు.
ఇటీవల వచ్చిన మూసీ వరదలపైనా హరీశ్‌రావు అనుమానం వ్యక్తం చేశారు. అసలు జంట జలాశయాల్లోకి ఎంత వరద నీరు వస్తుందో తెలుసా అని ప్రశ్నించారు.
ఒకేసారి ఉద్దేశపూర్వకంగా జలాశయాల గేట్లు ఎత్తారా అని నిలదీశారు. మూసీ పరివాహక ప్రాంతం లోని ఇండ్లను ముంచడానికే గేట్లు తెరిచారా అని అడిగారు. మూసీ సుందరీకరణ పేరుతో పేదల ఇండ్లు కూల్చివేస్తే బీఆర్ఎస్ ఊరుకోదని హెచ్చరించారు. అవసరమైతే బుల్డోజర్ల కింద పడుకుని కూల్చివేతలను అడ్డుకుంటామని స్పష్టం చేశారు.

# మృత్యు మాంజా



హైదరాబాద్:నైలాన్ 'చైనీస్' మాంజా, గాజు లేదా లోహంతో కోటింగ్ చేసిన పదునైన దారాల వినియోగం వల్ల రాష్ట్రంలోని ఇటీవల వరుస ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఆకాశంలో ఎగిరే గాలిపటం ఆనంద హేతువైతే, అదే రోడ్డుపై పడే మాంజా దారం మృత్యవకు కారణం అవుతోంది. ఇది శోచనీయం. మనుషులు, జంతువులు, పక్షుల ప్రాణాలకు ముప్పుగా పరిణమిస్తోంది. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మియాపూర్ ? చందానగర్ ప్రధాన రహదారి, మాదాపూర్, హైటెక్ సిటీ, కూకట్‌పల్లి, గచ్చిబౌలి వంటి ప్రాంతాల్లో ఇటీవలి కాలం లో ద్విచక్ర వాహనదారుల మెడలకు చైనీస్ మాంజా చిక్కి తీవ్ర గాయాలపాలైన ఘటనలు కలకలం రేపాయి. బాలానగర్ రహదారిపై ట్రాఫిక్ మధ్యలో ద్విచక్ర వాహనదారుడి మెడకు దారం తగలడం వలన మెడకు తీవ్ర గాయమయ్యింది. అపార్ట్ మెంట్లు, మేడలపై నుంచి గాలిపటాలు ఎగురవేయడం కారణంగా మాంజా చెట్ల కొమ్మలకు, విద్యుత్ తీగలకు చిక్కి రోడ్డుపై వేలాడటం కారణం గా ప్రమాదాలకు దారి తీస్తోంది. చైనీస్ మాంజా నైలాన్, సింథటిక్ ఁ÷బైర్‌తో తయారవడంతో పాటు గాజుపొడి, లోహచూర్ణం పూత ఉండటంతో అత్యంత పదునుగా, ప్రమాదకరంగా మారుతోంది. ఈ మాంజా ఒక్కసారిగా వేగంగా మెడకు చుట్టుకుంటే తీవ్ర రక్తస్రావం జరిగి ప్రాణాపాయం ఏర్పడే ప్రమాదం ఉంది. మానవులకే కాదు, పక్షులు, ఇతర మూగజీవలకూ ఈ మాంజా వల్ల తీవ్రంగా నష్టపోతున్నాయి. పిచ్చుకలు, కాకులు, గద్దలు, రెక్కలకు దారాలు చిక్కి ఎగరలేక మృతి చెందుతున్న ఘటనలు నమోదవుతున్నాయి. వీధి కుక్కలు, పశువుల కాళ్లకు దారాలు చుట్టుకుని గాయాలవుతున్నాయి. ఈ పరిస్థితుల నేపథ్యంలో ప్రజల భద్రత దృష్ట్యా మాంజా అమ్మినా, వినియోగించినా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని సైరాబాద్ పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. సైబరాబాద్ లో ఈ సంవత్సరం చైనీస్ మాంజా విక్రయదారులపై 53 కేసులు నమోదయ్యాయి. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు తనిఖీలు చేపట్టారు. చైనీస్ మంజా అమ్మకాలపై నిషేదం ఉందని, అమ్మితే కఠినచర్యలు తప్పవని సైబరాబాద్ పోలీసుల సూచనలు చేశారు. చైనీస్ మాంజా, నైలాన్, గాజు లేదా మెటల్ కోటింగ్ ఉన్న చైనీస్ మాంజాను అమ్మవద్దు, కొనవద్దన్నరు. చైనీస్ మాంజా విక్రయం, నిల్వ, రవాణా చట్టవిరుద్ధమని హెచ్చరించారు. ఇంటి పైకప్పులు, టెర్రస్ ల పై గాలిపటాలు ఎగరవేసేటప్పుడు అదనపు జాగ్రత్తలు తప్పనిసరి. గోడ అంచులు లేని మి÷-దదె పై నుంచి కింద పడే ప్రమాదాలు పొంచి ఉన్నాయి. పిల్లలు గాలిపటాలు ఎగరవేసే సమయంలో ప్రమాదాలు జరగకుండా తల్లిదండ్రులు లేదా పెద్దలు తప్పనిసరిగా పర్యవేక్షించాలి. రోడ్లు, ప్రధాన రహదారులు, ట్రాఫిక్ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో గాలిపటాలు ఎగరవేయ కూడదు.విద్యుత్ లైన్లు, ట్రాన్స్ ఫార్మర్లు, సెల్ టవర్ల సమీపంలో గాలిపటాలు ఎగరవేయడం ప్రమాదకరం. విస్తృతమైన బహిరంగ ప్రదేశాలు, మైదానాలను మాత్రమే గాలిపటాలు ఎగురవేయడానికి అనువైనవి. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. తద్వారా ప్రమాదలను కొంతవరకు నివారించవచ్చు. రోడ్డుపై వేలాడుతున్న గాలిపటాల దారాలు కనిపిస్తే వెంటనే జీహెచ్ఎమ్ సీ అధికారులకు సమాచారం ఇవ్వాలి. తెగిపోయిన గాలిపటాల దారాలను రోడ్లు, చెట్లపై కనిపిస్తే సురక్షితంగా సేకరించి జాగ్రత్తగా డిస్పోజ్ చేయాలి. చెట్లపై లేదా విద్యుత్ తీగలపై చిక్కుకున్న దారాలను స్వయంగా తొలగించే ప్రయత్నం చేయకూడదు.వాహనదారులు గాలిపటాల సీజన్‌లో మితవేగంతో ప్రయాణించాలి.చిన్న పిల్లలను
రోడ్లపై లేదా జనసాంద్రత ఉన్న ప్రాంతాల్లో గాలిపటాలు ఎగరవేయడానికి అనుమతించకూడదు.
చైనీస్ మాంజా విక్రయిస్తున్నట్లు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. చట్టవిరుద్ధంగా చైనీస్ మాంజా వినియోగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు.

# ఏడాదిలో మచిలీపట్నం పోర్టు పూర్తి

మచిలీపట్నం: మచిలీపట్నం పోర్టు ఒక సంవత్సరంలో పూర్తి అవుతుందని ఏపీ మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు. పోర్టు కనెక్టివిటీ కోసం రోడ్ల నిర్మాణం చేయాల్సి ఉందని పేర్కొన్నారు. శుక్రవారం కృష్ణా జిల్లాలో మచిలీపట్నం ఎంపీ బాలశౌరి, మంత్రి కొల్లు రవీంద్ర పర్యటించారు. పలు కార్యక్రమాల్లో వారు పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడారు. దాదాపు రూ.400 కోట్లతో పోర్టు కనెక్టివిటీ రోడ్డుకు శ్రీకారం చుట్టాలని అనుకుంటున్నామని తెలిపారు మంత్రి కొల్లు రవీంద్ర. పోర్టు కనెక్టివిటీ రోడ్డుకు ఎక్కడ ఫ్లైఓవర్, అండర్ పాసులు ఉండాలో అధికారులు ప్రణాళికలు వేస్తున్నారని చెప్పుకొచ్చారు. మచిలీపట్నం, విజయవాడ జాతీయ రహదారిని 6 లైన్లుగా విస్తరించాలని తమ ప్రభుత్వం భావిస్తోందని అన్నారు. ఇందుకోసం రూ. 2 వేల కోట్లు ఖర్చవుతాయని వివరించారు. అవుటర్ రింగ్ రోడ్డుకు ప్రతిపాదన చేశామని తెలిపారు. విజయవాడ నుంచి గోశాల వరకు రోడ్డు విస్తరణ చేయాలని ఆలోచన చేస్తున్నామని చెప్పుకొచ్చారు మంత్రి కొల్లు రవీంద్ర. పెడన, గుడివాడ ఎమ్మెల్యేలు వారి నియోజకవర్గాల్లో హైవేకు సంబంధించి కొన్ని ప్రతిపాదనలు చెప్పారని ప్రస్తావించారు. కత్తిపూడి, ఒంగోలు జాతీయ రహదారి 350 కిలోమీటర్లు ఉంటుందని వెల్లడించారు. ఈ రహదారికి తీర ప్రాంత గ్రామాలు తాళ్లపాలెం, గిలకలదిండి, కోడూరు ప్రాంతాలను కలపాలని ఎమ్మెల్యేలు చెప్పారని అన్నారు. తీర ప్రాంతాలను కలుపుతూ హైవే నిర్మాణం చేస్తే ఆయా గ్రామాల్లో కూడా అభివృద్ధి జరుగుతుందని మంత్రి కొల్లు రవీంద్ర వివరించారు. పామర్రు నుంచి చల్లపల్లి వరకు ఉన్న రహదారిని పీఎం గతి శక్తి ద్వారా అభివృద్ధి చేస్తామని తెలిపారు. 4 లైన్ల నుంచి 6 లైన్ల రహదారిని అభివృద్ధి చేసే క్రమంలో ఇప్పుడు ఉన్న సమస్యలు పరిష్కారం చేసేలా డీపీఆర్‌లో పెట్టాలని ఎమ్మెల్యేలు కోరుతున్నారని అన్నారు. కంకిపాడు నుంచి గుడివాడ వరకు గ్రీన్ ఫీల్డ్ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదన చేశామని వెల్లడించారు. ఆయా ప్రాజెక్టులు ఆలస్యం అవుతున్నాయంటే దానికి అనేక కారణాలు ఉన్నాయని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

# అసెంబ్లీ సమావేశాల బహిష్కరణ

హైదరాబాద్: అసెంబ్లీ సమావేశాలను బహిష్కరించాలని బీఆర్ఎస్ నిర్ణయించింది. ఈ మేరకు ఆ పార్టీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు, స్పీకర్ వైఖరికి నిరసనగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. శాసనసభ నుంచి వాకౌట్ చేసిన అనంతరం గన్‌పార్క్ వద్ద పార్టీ ఎమ్మెల్యేలతో కలిసి హరీశ్‌రావు నిరసన తెలిపారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ సభ నుంచి బయటకు వచ్చాం. ప్రజాస్వామ్య విలువలకు అధికార పక్షం పూర్తిగా తిలోదకాలు ఇచ్చింది. బీఏసీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు విరుద్ధంగా సభ నిర్వహిస్తున్నారు. సభను సీఎం రేవంత్ బూతుల మయం చేశారు. ఆయన వ్యాఖ్యలపై నిరసన తెలిపేందుకు ప్రధాన ప్రతిపక్షంగా మాకు అవకాశం ఇవ్వలేదు. సీఎంను విమర్శించవద్దని స్పీకర్ అంటే ఎలా? ప్రధానిని రాహుల్‌గాంధీ విమర్శించడం లేదా? మూసీ కంటే ముందు సీఎం నోరు ప్రక్షాళన చేయాలి. అసెంబ్లీని గాంధీభవన్, సీఎల్పీ సమావేశంలా రేవంత్ మారుస్తున్నారు. మేం ప్రశ్నిస్తే అడ్డగోలుగా చిల్లర మాటలు మాట్లాడుతున్నారని హరీశ్‌రావు విమర్శించారు. ఈ క్రమంలో నేటి అసెంబ్లీ సమావేశాన్ని బహిష్కరించాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయం తీసుకుంది. రేపటి సభకు హాజరు కావొద్దని పేర్కొన్నారు. శనివారం ఉదయం తెలంగాణ భవన్ లో కృష్ణా నదీ జలాలు, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుపై బీఆర్ఎస్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనుంది. బీఏసీలో మాట్లాడిన మాటలు, తీసుకున్న నిర్ణయాలు వేరు అసెంబ్లీలో పెట్టినవి వేరు.. బీఏసీలో తీసుకున్న నిర్ణయాలు పెట్టకుండా సభను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. మూసీకి సంబంధించి కొన్ని ప్రశ్నలను సభలో సందించాం.. వాటిపై సమాధానాలు ఇవ్వకుండా సీఎం మాట్లాడుతున్నారు.. అసెంబ్లీని సీఎం బూతులమయం చేశాడని ఎద్దేవా చేశారు. ఇలా మాట్లాడిన స్పీకర్ ఆయనకి అడ్డు చెప్పలేదు.. బీఆర్ఎస్ కి సభలో మాట్లాడే అవకాశం ఇవ్వకపోతే ఇక సభకు ఎందుకు రావాలని హరీష్ రావు ప్రశ్నించారు. మల్లన్న సాగర్ నుంచే నీరు తెస్తున్నారా అని అడిగాం.. మూసీ ప్రక్షాళనకు నడుము బిగించిందే బీఆర్ఎస్.. బాడీ షేమింగ్ కు ముఖ్యమంత్రి పాల్పడుతున్నారు.. రౌడీషీటర్స్ ఇంకా మంచిగా మాట్లాడుతారని హరీష్ రావు అన్నారు. ఇక, కేసీఆర్ పై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని హరీష్ రావు పేర్కొన్నారు. మైక్ ఇవ్వకుండా శాసనసభలో కూర్చోవడం వేస్ట్.. స్పీకర్ పక్షపాత వైఖరికి నిరసనగా ఈ సెషన్ ను బీఆర్ఎస్ పార్టీ బహిష్కరిస్తుంది.. సభలో అందరికీ సమాన హక్కులు ఉండాలి.. సీఎం అడ్డగోలుగా మాట్లాడితే స్పీకర్ అడ్డుకునే ప్రయత్నం చేయడం లేదని మాజీ మంత్రి హరీష్ రావు ఎద్దేవా చేశారు.

# మున్సిపల్ పరిపాలన వ్యవస్థను పటిష్టం చేసే లక్ష్యం

హైదరాబాద్: మున్సిపల్ పరిపాలన వ్యవస్థను పటిష్టం చేసే దిశగా ముందుకు వెళ్తున్నామని తెలంగాణ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. అసెంబ్లీలో పురపాలక, జీహెచ్ఎంసీ చట్టసవరణ బిల్లుపై చర్చలో శ్రీధర్ బాబు మాట్లాడారు. జీహెచ్ఎంసీలో పౌరులకు మెరుగైన సేవలను అందించేందుకు ప్రణాళిక రూపొందించామని చెప్పారు. హైదరాబాద్‌ను మళ్లీ ఎన్ని కార్పొరేషన్లుగా విభజిస్తామో ఇంకా నిర్ణయించలేదని చెప్పారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకే గ్రేటర్ విలీనం జరిగిందన్నారు. మూసీ విషయంలో సీఎం ఎవరి పేర్లు ప్రస్తావించలేదు. పేర్లు ప్రస్తావించనప్పుడు భారత రాష్ట్ర సమితి సభ్యులు ఎందుకు స్పందిస్తున్నారు. మూసీ విషయంలో సభ్యుల సూచనలు స్వీకరిస్తామని సీఎం చెప్పారు. గ్రేటర్‌ను ఎన్ని కార్పొరేషన్లుగా విభజించాలో అందరి అభిప్రాయాలు తీసుకుని ముందుకెళ్తాం. గ్రేటర్ హైదరాబాద్‌ను మూడు కార్పొరేషన్లుగా విభజించాలని ప్రాథమికంగా అనుకుంటున్నాం. ప్రస్తుతం హైదరాబాద్ ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 174 పాయింట్లు ఉంది. నగరంలో గాలి నాణ్యత మున్ముందు మరింత పడిపోకూడదని భావిస్తున్నాం. కాలుష్యం మరింత పెరిగిపోకూడదనే.. నగరంలోని పరిశ్రమలను ఓఆర్ఆర్ అవతలకు తరలించే పక్రియ చేపట్టాం అన్నారు. హైదరాబాద్‌ను 360 డిగ్రీలు కవర్ చేసేలా.. మెట్రో విస్తరణ చేపట్టాలని నిర్ణయించాం. అనుమతులు, నిర్వహణలో సమస్యలు రావొద్దనే మెట్రో రైలు ప్రాజెక్టును ప్రభుత్వం టేకోవర్ చేస్తోంది. హైదరాబాద్‌లో మున్ముందు మొత్తం ఎలక్ట్రిక్ బస్సులు మాత్రమే తిరిగేలా చూస్తాం అని మంత్రి వెల్లడించారు. జీహెచ్ఎంసీలో వార్డుల సమస్య ఉంటే పరిష్కరిస్తాం. ఇప్పటికే 8 మంది జోనల్ కమిషనర్లను నియమించాం. హైదరాబాద్ పరిపాలన కోసం ప్రత్యేకంగా ఇద్దరు ఐఏఎస్ అధికారులను నియమించాం. గత ప్రభుత్వం సిబ్బందిని నియమించకుండానే జిల్లాలను 33కి పెంచింది. 33 కలెక్టరేట్‌లను నిర్మించింది కానీ.. వాటిలో సిబ్బంది లేరు. ఈ ప్రభుత్వం రాగానే టీజీపీఎస్సీ ద్వారా కలెక్టరేట్లలో సిబ్బందిని నియమించాం. కేంద్రంలోని భాజపా ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడించింది. ఉపాధి హామీ పథకానికి మహాత్మాగాంధీ పేరు ఉంటే.. అది కూడా తొలగించారని శ్రీధర్ బాబు అన్నారు. మున్సిపాలిటీల విలీనంతో హైదరాబాద్.. అతిపెద్ద నగరంగా అభివృద్ధి చెందడం సంతోషంగా ఉందని సీపీఐ ఎమ్మెల్సీ కూనంనేని సాంబశివరావు అన్నారు. అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ.. వికేంద్రీకరణలో జాగ్రత్త వహించాలని, పరిపాలన సామర్థ్యాన్ని సరిచూసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. ప్రపంచ మహానగరంగా మారాలని గొప్పలకు పోతే తిప్పలు తప్పవన్నారు.
మౌలిక సమస్యలు ఎలా పరిష్కరించాలన్న దానిపై ఆలోచన చేయాలని చెప్పారు. వర్షాకాలంలో చిన్న వర్షాలకే హైదరాబాద్‌లో ట్రాఫిక్‌జామ్ అవుతుందన్నారు. జిల్లాలు మహానగరంలో విలీనం అవుతున్నాయని, ప్రపంచంలో ఉన్న సౌకర్యాలు కల్పించే అవకాశముందని చెప్పారు. దీనిపై పూర్తిస్థాయిలో అధ్యయనం చేయాల్సిన అవసరముందని అభిప్రాయపడ్డారు.

# మూసీ పునరుజ్జీవంతో నగరానికి మహర్దశ



జీవించలేని దుర్భర పరిస్థితి నెలకొంది. ఆ పరిస్థితి నుంచి కాపాడాలని వేలాది మంది విజ్ఞప్తి చేశారని సిఎం తెలిపారు. ఈ నేపథ్యంలో మూసీ సుందరీకరణపై అధ్యయనం చేశాం. ఏడాదంతా నదిలో నీళ్లు ప్రవహించేలా ప్రణాళికలు రూపొందించాం. మూసీ ప్రక్షాళనకు కన్‌స్టలెంట్ కోసం గ్లోబల్ టెండర్లు పిలిచాం. 3 సంస్థలు జాయింట్ వెంచర్ కింద మూసీ పునరుద్ధరణ పనులు చేపట్టాయి. గోదావరి నుంచి 20 టీఎంసీల నీరు నగరానికి తరలించాలనే ప్రణాళిక ఉందని, అందులో ప్రజల దాహార్తిని తీర్చేందుకు 15 టీఎంసీలు, గండిపేటకు మరో 5 టీఎంసీలు తరలించేలా ఆలోచిస్తున్నామని వివరించారు. నదీ పరివాహక ప్రాంతాల్లో సుందరీకరణపై లండన్, జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా, సింగపూర్‌లలో అధ్యయనం చేశాం. ప్రపంచస్థాయి నగరాల్లో నదీ పరివాహక ప్రాంతాలను కాపాడుకొని వ్యాపార కేంద్రాలుగా మార్చారు. ఆర్థికవ్యవస్థ బలోపేతానికి ఆయా దేశాలు పోటీపడుతున్నాయి. గుజరాత్‌లో సబర్మతి నది అభివృద్ధి కోసం 60వేల కుటుంబాలను తరలించారు. యూపీలో గంగా నదిని ప్రక్షాళన చేసి రివర్‌ఫ్రంట్ ఏర్పాటు చేశారు. ఆ అభివృద్ధిని భాజపా ఎన్నికల అజెండాగా మార్చారు. ఆయా రాష్ట్రాల్లో నదుల ప్రక్షాళనను వ్యతిరేకించడం లేదని రేవంత్ వివరించారు. కొందరు కడుపులో విషం తగ్గించుకుంటే మంచిదని విపక్ష పార్టీలోని పలువురు కీలక నేతలకు సీఎం రేవంత్ రెడ్డి హితవు పలికారు. మూసీ కాలుష్యం కంటే కొందరు మనుషుల కడుపులో ఉన్న విషం అత్యంత ప్రమాదకరమన్నారు. తాను వివరాలు చెబుతుంటే ఎందుకు విషం కక్కుతున్నారంటూ విపక్ష సభ్యులను ఆయన సూటిగా నిలదీశారు. ప్రజలకు నిజాలు తెలియవద్దని చర్చ జరగకుండా చూడాలనుకుంటున్నారా? అని వారిని ప్రశ్నించారు. వివరాలు చెబుతుంటే నొప్పి ఎందుకు మీకు అంటూ
విపక్ష సభ్యులపై ఆయన మండిపడ్డారు. మూసీకి అడ్డంగా పడుకుంటామంటున్న వారు..మొన్న వర్షాలు వచ్చినప్పుడు ఎక్కడికిపోయారంటూ వారిని సీఎం రేవంత్ రెడ్డి కడిగేశారు. కొంతమంది తనను రియల్ ఎస్టేట్ బ్రోకర్ అంటున్నారని.. రియల్ ఎస్టేట్ సైతం ఒక ఇండస్ట్రీనే అని ఆయన వివరించారు. హైటెక్ సిటీ నిర్మించాలనుకున్నప్పుడు కూడా ఇలాంటి విమర్శలే చేశారని పేర్కొన్నారు. రోజు రోజుకు పట్టణీకరణ పెరుగుతుందని చెప్పారు. రాబోయే 20 ఏండ్లలో 75 శాతానికి పట్టణీకరణ పెరుగుతుందని తెలిపారు. తెలంగాణలో మూసీ నది 240 కిలోమీటర్లు ప్రవహిస్తుందన్నారు. అనంతగిరి హిల్స్ నుంచి వాడపల్లి వరకు మూసీ ప్రవాహం ఉందన్నారు. మూసీ, ఈసీ నదులు కలిసే చోటు బాపుఘాట్ నిర్మిస్తామని.. అందుకే అక్కడ గాంధీసరోవర్ ప్రాజెక్ట్ చేపట్టామని తెలిపారు. నదీ పరివాహక ప్రాంతంలోనే అభివృద్ధి జరుగు తుందని పేర్కొన్నారు. మూసీ నది ప్రక్షాళనను మొదట 21 కిలోమీటర్లు చేయాలని చూస్తున్నామని.. హిమాయత్‌సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు అభివృద్ధి చేస్తామని చెప్పారు. మార్చిలో తొలి దశ పనులు ప్రారంభిస్తామన్నారు.

# మూసీ ప్రణాళికలను స్పష్టం చేయాలి

హైదరాబాద్: మూసీ ప్రక్షాళనతో నిరుపేదల బతుకులు చితికిపోవద్దని ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ అన్నారు. అసలు మూసీ ప్రక్షాళన ఎక్కడి నుంచి ఎక్కడి వరకు చేస్తారని ప్రశ్నించారు. వికారాబాద్ నుంచి గండిపేట వరకు ప్లాన్స్ ఏంటో చెప్పాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
రెండో రోజు అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా మూసీ ప్రక్షాళనపై జరిగిన చర్చలో అక్బరుద్దీన్ ఓవైసీ మాట్లాడుతూ.. మూసీ ప్రక్షాళన వికారాబాద్ నుంచి చేస్తారా? మధ్యలో నుంచి చేస్తారా అని ప్రశ్నించారు. ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ క్యాచ్‌మెంట్ ఏరియా ఎంత ఉందని అడిగారు. ప్రపంచంలో కాలుష్యంలో మూసీ 8వ స్థానంలో ఉందని తెలిపారు.మూసీ ? ఈసా నదులు కావు.. అవి ఇప్పుడు సీవరేజ్ ఎ÷-లాంట్లు అని అక్బరుద్దీన్ విమర్శించారు. నగరంలోని మురుగు అంతా మూసీ నదిలోకే వెళ్తోందని తెలిపారు. గండిపేట జలాశయంలో కూడా మురుగు నీరు కలుస్తుందని అన్నారు. దశాబ్దాల కింద నిర్మించిన ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్‌లో పూడిక తీసి, వాటి సామర్థ్యం పెంచాలని కోరారు. నీటి నిల్వ సామర్థ్యం పెంచితే గోదావరి జలాలను తరలించవచ్చని తెలిపారు. చార్మినార్ వద్ద మూడేళ్ల కిందట మొదలుపెట్టిన పెడస్ట్రేరియన్ ప్రాజెక్టు ఏమైందని ప్రశ్నించారు.

# కెసిఆర్ అసెంబ్లీకి రావాల్సిందే

హైదరాబాద్: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత రాజకీయంగా మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ సమావేశాలకు బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాకపోవడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. అలాగే పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్ట్‌ను పక్కన పెట్టిన కేసీఆర్‌ను ఉరి తీయాంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కవిత తీవ్రంగా స్పందించారు. కేసీఆర్ మీద సీఎం భాష సరికాదన్నారు. కేసీఆర్‌ను ఒకసారి ఉరితీయాలంటే రేవంత్ రెడ్డిని పదిసార్లు ఉరి తీయాలంటూ మండిపడ్డారు. శుక్రవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో కవిత మాట్లాడుతూ.. ఈ సమావేశాలకు కేసీఆర్ వచ్చి సమాధానాలు చెప్పకపోతే బీఆర్ఎస్ పని ఖతం అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ తప్పు చేయకపోతే సభకు రావాల్సిందే అని పట్టుబట్టారు. సభకు రాకుండా పిల్ల కాకుల మీద సభా సమయాన్ని వదలొద్దంటూ హితవుపలికారు. ఈ విషయంలో ఒక కూతురుగా తన రక్తం డుకుతోందన్నారు. ఉద్యమకారుడిని ఉరితీయాలని అంటే రక్తం మరుగుతోందని చెప్పారు. శాసన మండలి వద్ద మీడియాతో ఆమె చిట్‌చాట్ నిర్వహించారు. నా రాజీనామా ఆమోదం కోరేందుకు మండలికి వచ్చాను. కేసీఆర్‌పై రేవంత్ వ్యాఖ్యలు సరికాదు. కృష్ణా జలాలపై అసెంబ్లీలో కేసీఆర్ మాట్లాడి నోరు మూయించాలి. బీఆర్ఎస్ మనుగడ కొనసాగాలంటే ఆయన అసెంబ్లీకి రావాలి. నదీ జలాల అంశాన్ని పిల్లకా కుల మీద వదిలేయవద్దు. బీఆర్ఎస్‌లో బబుల్ షూటర్లకే డిప్యూటీ ఎ÷- లోర్ లీడర్ పదవులు ఇచ్చారని కవిత వ్యాఖ్యానించారు. సొంత జిల్లా మహ బూబ్ నగర్‌కు రేవంత్ తెచ్చిన ప్రాజెక్టులు ఎన్ని అని ప్రశ్నించారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావును ఉద్దేశించి కవిత మరోసారి తీవ్రమైన ఆరోపణలు చేశారు. హరీష్ రావు ఒక బచ్చా అని అన్నారు. ఆయనకు ప్యాకేజీలు తీసుకోవడం తప్ప ఏం తెలుసు అంటూ హరీష్‌ను టా÷-గ్గ÷ట్ చేస్తూ కవిత చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారిం ది. కేసీఆర్ సభకు రాకపోతే హరీష్ రావే అన్నీ చూసుకోవడం సరికా దని.. కేసీఆర్ సభకు వచ్చి సమాధానం చెప్పాలని కవిత వ్యాఖ్యలు చేశారు.

# యాదాద్రి తరహాలో కొండట్టు అభివృద్ధి

**మండలిలో బిఆర్ఎస్ సభ్యుడు రమణ డిమాండ్**

హైదరాబాద్:ఉత్తర తెలంగాణలో అతిపెద్ద దేవాలయం కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయమని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎల్.రమణ అన్నారు. రెండో రోజు అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా శాసన మండలిలో ఆయన మాట్లాడుతూ.. యాదాద్రి ఆలయం మాదిరిగానే వేములవాడ, కొండగట్టు ఆలయాలను అభివృద్ధి చేయాలని కేసీఆర్ భావించారని తెలిపారు. అందుకే ఆలయ అభివృద్ధికి రూ.100 కోట్లు మంజూరు చేస్తూ జీవో కూడా ఇచ్చారని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం కొండగట్టు ఆలయ పనులను నిలిపివేసిందని విమర్శించారు. ఈ జీవో నిలుపుదలపై సమీక్ష చేశారా లేదా అని ఆయన ప్రశ్నించారు. కొండగట్టు ఆలయ పరిధిలోకి 600 ఎకరాల భూమిని తెచ్చారని.. కానీ ప్రొసీడింగ్స్ అమలు చేయడం లేదని ఎల్.రమణ తెలిపారు. ఘాట్ రోడ్డు నిర్మాణం, పలు అభివృద్ధి పనుల కోసం రూ.500 కోట్లు ఇస్తామని కేసీఆర్ చెప్పారని అన్నారు. ఆ పనులను వెంటనే పునరుద్ధరించాలని కోరారు.

# మూసీకంటే కంపుగా రేవంత్ వ్యాఖ్యలు: హరీష్

హైదరాబాద్: సీఎం రేవంత్ రెడ్డి మాటలు మూసీ కంటే కంపుగా ఉన్నాయని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. సభలో ఉన్న సభ్యులందరికీ సమానమైన హక్కులు ఉంటాయని ఆయన తెలిపారు. సభ్యుల హక్కులను కాపాడాల్సింది స్పీకరేనని స్పష్టం చేశారు. ఏడు రోజులు సభ నడుపుతామని బీఏసీలో చర్చించామని హరీశ్‌రావు తెలిపారు. కానీ బీఏసీ కాపీలో 7 రోజులు అని ఎక్కడా లేదని పేర్కొన్నారు. సభ ఎజెండా వివరాలు అర్ధరాత్రి 2 గంటలకు వస్తే.. సభ్యులు ఎలా ప్రిపేర్ అవుతారని ఆయన ప్రశ్నించారు. కాగా, రెండో రోజు అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా మూసీ సుందరీకరణ అంశంపై చర్చ జరుగుతోంది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కొందరు కడుపులో విషం తగ్గించుకుంటే మంచిదని వ్యాఖ్యానించారు. దీనిపై బీఆర్ఎస్ అభ్యంతరం వ్యక్తం చేసింది. సీఎం వ్యాఖ్యలపై చర్చించేందుకు సమయం ఇవ్వాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కోరారు. కానీ అందుకు స్పీకర్ నిరాకరించడంతో బీఆర్ఎస్ సభ్యులు వాకౌట్ చేశారు.

# నేరుగా జీరో అవర్‌తో ప్రారంభం దారుణం: వివేకానంద

హైదరాబాద్:నేరుగా జీరో అవర్‌తో శాసనసభ సమావేశాలను ప్రారంభించడం భారతదేశ చరిత్రలో తాను ఎన్నడూ చూడలేదని అసెంబ్లీలో బీఆర్ఎస్ పార్టీ విప్ కేపీ వివేకానంద అన్నారు. క్వశ్చన్ అవర్ లేకుండా, ఓ ఎజెండా లేకుండా, సబ్జెక్టు లేకుండా నేరుగా జీరో అవర్‌తో సభను ప్రారంభించడం ఈ మూర్ఖపు రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలనే చూస్తున్నమని ఆయన వ్యాఖ్యానించారు.అసెంబ్లీలో రేపటి ఎజెండా ఏమిటనేది ముందు రోజే సభ్యులకు తెలియజేస్తే సంబంధిత టాపిక్స్‌పై ఫలవంతమైన చర్చకు అవకాశం ఉంటుందని వివేకానంద అన్నారు. ప్రభుత్వం రాత్రి ఒంటి గంటలకు సభ్యులకు ఎజెండా కాపీలను పంపడం మానుకుని, సభను పద్ధతిగా నడుపాలని ఆయన హితవు పలికారు.

# నేడు కొండగట్టుకు డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్

**టిటిడి నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన**

అమరావతి: ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శనివారం తెలంగాణ రాష్ట్రంలోని కొండ గట్టు ఆంజనేయ స్వామి క్షేత్రానికి కళ్యాణ్ వెళ్లనున్నారు. సీఎం చంద్రబాబు నాయుడు సహకారం, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చొరవతో తెలంగాణలోని కొండగట్టు ఆంజనేయ క్షేత్రానికి తిరుమల తిరుపతి దేవస్థానం టీటీడీ నిధులు మంజూరు చేసింది. టీటీడీ నుంచి రూ.35.19 కోట్ల నిధులతో సత్రం, దీక్షా విరమణ మండపం నిర్మాణాలు చేయనున్నారు. ఈ క్రమంలోపవన్ కళ్యాణ్ కొండగట్టుకు వెళ్లి.. ఈ నిర్మాణాల పనులకు శంకుస్థాపన చేయనున్నారు. శనివారం ఉదయం 10గం.30ని. నుంచి 11 గం.30ని. మధ్య డిప్యూటీ సీఎం పవన్ కొండగట్టు క్షేత్రంలో పర్యటించనున్నారు. గతంలో ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత కొండగట్టు ఆంజనేయ స్వామిని దర్శించుకున్న పవన్.. ముక్కులు చెల్లించుకున్నారు. ఆ సమయంలో అక్కడ నిర్మాణాలకు సంబంధించిన అంశాలను అర్చకులు పవన్ కు వివరించారు. కొండగట్టు క్షేత్రంలో నిర్మాణాలపై సీఎం చంద్రబాబుతో పవన్ సమావేశమయ్యారు. టీటీడీ సహకారంతో కొండగట్టు క్షేత్రంలో నిర్మాణాలు చేయాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సీఎం చంద్రబాబును కోరారు. చంద్రబాబు ఆదేశాలతో టీటీడీ చైర్మన్ తో పవన్ చర్చించారు. అనంతరం రూ.35.19 కోట్లు మంజూరుకు టీటీడీ బోర్డు అంగీకారం తెలిపింది. నిధులతో కొండగట్టు ఆలయంలో దీక్ష విరమణ మండపం, 96 గదుల సత్రం నిర్మాణాలు చేపట్టనున్నారు. ఒకేసారి 2 వేల మంది భక్తులు దీక్షలు విరమించేలా మండపాన్ని నిర్మించనున్నారు. శనివారం పవన్ తో కలిసి టీటీడీ ఛైర్మన్ బి ఆర్ నాయుడు, ఎమ్మెల్సీ హరిప్రసాద్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం , టీటీడీ బోర్డు మెంబర్లు బి.ఆనందసాయి, ఇతర నేతలు పాల్గొనున్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



## ఎమ్మెల్సీ బండ ప్రకాష్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా వివరించిన: మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**





మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ 42 భవనాలకు స్థలాలు ఇచ్చారు కానీ దాని అభివృద్ధి చేయడానికి కోట్ల రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తుంది.మూడు భవనాలు పని ప్రారంభం అయి మధ్యలో ఉన్నాయికులాలకు సంబంధించిన ప్రతినిధులు ఆ స్థలాలు ప్రైవేట్ వ్యక్తుల చేతులకు పోకుండా కాపాడుకోవాలి.

కురుమ భవనం పూర్తయిన ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూట్ ఇతర హాస్టల్ అవసరాలకు వాడాలని వారికే విబేధాలు వచ్చాయి

ఆత్మగౌరవ భవనాలకు సంబంధించి త్వరలోనే నిర?యం తీసుకుంటాం.కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి చాంపియన్

బీసీ ప్రజా ప్రతినిధుల తో శాసన సభ సమావేశాల్లోపు ఒక సమావేశాన్ని ఏర్పాటు చేస్తాం.

బీసీ సబ్ ప్లాన్ పై గత సంవత్సరం ప్రారంభించాలనుకున్నాము ఆ నిధులు వాడతాం.

బలహీన వర్గాల విద్యకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నాం

ఇటీవల జరిగిన సర్వే లో అభివృద్ధి చెందిన కుటుంబాల నివేదిక పరిశీలిస్తే ఏ కుటుంబంలో అయితే ఉన్నత చదువులు ఉన్నాయో వారే అభివృద్ధి చెందారు.

బలహీన వర్గాల అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక తో ముందుకు పోతాం.

## రతన్ టాటా ఫౌండేషన్ పేదలకు దుప్పట్లు పంపిణీ:

**బద్వేలు ఉదయం ప్రతినిధి**




బద్వేల్ పట్టణంలోని ఫాతిమా మసీదు శుక్రవారం కాంప్లెక్స్ నందు నిరుపేదలకు దుప్పట్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ కార్యదర్శి గురుమూర్తి మాట్లాడుతూ అమెరికాలో వున్న అల్లుడు రవీంద్ర ప్రసాద్,కుమార్తె అరుణ,మనుమరాలు సంహిత వారి ఆర్థిక సహకారం తో చలికాలంలో నిరుపేదలు ఎక్కడున్నా గుర్తించి వారి అవసరార్థమై దుప్పట్ల పంపిణీ కార్యక్రమం చేయడం అదృష్టంగా భావిస్తున్నామని,ప్రతి ఒక్కరూ సమాజంలోని పేదలకు రతన్ టాటాను ఆదర్శంగా తీసుకొని సామాజిక సేవ చేయాలని కోరారు

ఈ కార్యక్రమంలో ఆవాజ్ కమిటీ అధ్యక్షులు ఎస్.ఎ సత్తార్ ఆడిటర్ అల్లబకాష్ మదీన స్వీట్ షాప్ నాగూర్ భాష,ప్రభాస్ కరిముల్లా తదితరులు పాల్గొని ఫౌండేషన్ వారిని అభినందించారు.

## మహిళల సొమ్ము దారి మళ్లిస్తే జైలుకే

పల్నాడు కలెక్టర్ కృతికా శుక్లా స్పష్టం

**నరసరావుపేట, ఉదయం న్యూస్, జనవరి 02 :**



పల్నాడు జిల్లాలో డ్వాక్రా, మెప్మా స్వయం సహాయక సంఘాల నిధుల గోల్ మాల్ పై జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా సీరియస్ అయ్యారు. అవినీతిపై పూర్తిస్థాయి విచారణకు ఆదేశించినట్లు తెలిపారు. నిధులు దారిమళ్లించిన బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడమే కాకుండా, దుర్వినియోగమైన ప్రతి పైసా రికవరీ చేస్తామన్నారు. అక్రమాల వల్ల నష్టపోయిన మహిళా సంఘాలకు ప్రభుత్వం తరపున అండగా ఉండి, తిరిగి రుణాలు పొందేలా చర్యలు చేపడతామన్నారు.

## దొంగతనం చేసిన వారిని త్వరగా పట్టుకోవాలి

**నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ...ఉదయం న్యూస్ చాగలమర్రి**



చాగలమర్రి మండలం మద్దూరు గ్రామంలో వెండి ఆభరణాల దొంగతనం గురించి మద్దూరు గ్రామం వెళ్లి ఆలయ ఈవో మరియు చాగలమర్రి ఎస్సై, గ్రామ ప్రజలతో చర్చించిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు...

దొంగతనం చేసిన వారిని త్వరగా పట్టుకోవాలని సంక్రాంతి లోపు ఆభరణాలన్నీ మళ్లీ గుడికి అందేలాగా చూడాలని పోలీస్ డిపార్ట్మెంట్ వారికి తెలిపిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు...గుడికి సంబంధించి శ్రీవాణి ట్రస్టు ద్వారా 20 లక్షల రూపాయలు భజన మందిరం కు మంజూరు అవ్వడం జరిగిందని, అలాగే ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు సొంత నిధులతో సంక్రాంతి లోపు ఆలయ ప్రాంగణంలో బండ పరుపు మరియు ధ్వజస్తంభం ఏర్పాటు చేస్తానని గ్రామ ప్రజలకు తెలియజేశారు..

## రైతుల అవసరాలకు తగిన రుణాలు అందించాలి




అదనపు కలెక్టర్ రెవెన్యూ లక్ష్మి కిరణ్

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

రైతుల అవసరాలకు తగిన విధంగా బ్యాంకర్లు రుణాలు అందించాల్సిన అవసరం ఉందని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్ రెవెన్యూ పేర్కొన్నారు. 2026-27 సంవత్సరానికి సంబంధించిన స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ఖరారు చేయడంపై శుక్రవారం కరీంనగర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్ ఆధ్వర్యంలో కరీంనగర్ జగిత్యాల సిరిసిల్ల పెద్దపల్లి జిల్లాలకు సంబంధించిన జిల్లాస్థాయి సాంకేతిక కమిటీ డిస్టిక్ లెవెల్ టెక్నికల్ కమిటీ, సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ,లక్ష్మీ కిరణ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ను బ్యాంకర్లు వివిధ శాఖల అధికారులు నిర?యించాలని సూచించారు. పంటల సాగులో ఖర్చులు పెరిగిన దృష్ట్యా గత సంవత్సరం కంటే సేల్ ఆఫ్ ఫైనాన్స్ ను కొంతవరకు పెంచాలని అభిప్రాయపడ్డారు వరి, పత్తి, మొక్కజొన్నతో పాటు గోధుమలు కూరగాయలు చిరుతృణధాన్యాలు జొన్న రాగులు, నగదు పంటలకు అధిక రుణ పరిమితినీ కల్పించాలని సూచించారు. సమావేశంలో జిల్లా అధికారులు తమ అభిప్రాయాలను వెల్లడించగా, రైతులకు రుణాల మంజూరు, ఫైనాన్సింగ్ విధానం తదితర అంశాలపై సుదీరంగా చర్చించారు. ఆయా పంటలకు సంబంధించి పంటల సాగులో పెట్టుబడులు ఆదాయము తో పాటు వివిధ అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇందులో 20 మంది రైతులు పాల్గొని సేల్ ఆఫ్ ఫైనాన్స్ పెంచే అంశంపై వారి అభిప్రాయాలను వెల్లడించారు. ఈ సమావేశంలో డీసీసీబీ సీఈఓ సత్యనారాయణ రావు కరీంనగర్ ఎల్డిఎం ఆంజనేయులు జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి పెద్దపల్లి, సిరిసిల్ల జగిత్యాల జిల్లాల నాబార్డ్ అధికారులు వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధక మత్స్య శాఖ అధికారులు కేడిసిసి బి అధికారులు, బ్యాంకర్లు పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## లెదర్ సొసైటీ షేర్ హోల్డర్ ఉల్లిద్రి యాగమ్మ భౌతికాయానికి పూలమాలవేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన శాసనసభ్యులు డాక్టర్ బి వి జయ నాగేశ్వర్ రెడ్డి

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



ఎమ్మిగనూరు పట్టణంలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ లెదర్ సొసైటీస్ షేర్ హోల్డర్ అయినా ఉల్లిద్రి యాగమ్మ గారి మరణ వార్త విని చాలా బాధనిపించింది. ఎందుకంటే గత రెండు మాసాల కిందట నా దగ్గరకు వచ్చి ఎమ్మిగనూరు లెదర్ సొసైటీ కి సంబంధించి మోసాలు గురించి లెదర్ సొసైటీ యొక్క షేర్ హోల్డర్లకు జరుగుతున్న అన్యాయాల గురించి, లెదర్ సొసైటీ యొక్క ఆస్తులు అన్యక్రాంతం అవుతున్నాయని, మాకు న్యాయం చేయాలని వినివించుకోవడం జరిగింది.ఆ సందరరేలో యాగమ్మ గారు చాలా యాక్టివ్గాకనిపించారు అంతేకాదు ఎమ్మిగనూరు లెదర్ సొసైటీని నేను అకస్మాత్తుగా తనిఖీ చేసినప్పుడు కూడా స్వయాన నా దగ్గరకు వచ్చి చాలా విషయాలు చెప్పుతూ మా లెదర్ సొసైటీ యొక్క షేర్ హోల్డర్లకు న్యాయం చేయాలని మొరపెట్టుకోవడం కూడా జరిగింది. షేర్ హోల్డర్లకు న్యాయం జరగాలని గట్టి సంకల్పం కలిగిన వ్యక్తి యాగమ్మగారు. ఈ సందరరేలో మన మధ్య లేకపోవడం చాలా బాధ కలిగింది. ఆమె ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ ఆమె కోరిక ఏదైతే ఉందో షేర్ హోల్డర్లకు న్యాయం జరిగేలా చేస్తానని నా తండ్రి బివి మోహన్ రెడ్డి గారు తలచిన విధంగా పెద్దలు మాచాని సోమప్ప గారు తలచిన విధంగా ఎమ్మిగనూరు లెదర్ సొసైటీకి పూర్వ వైభవం తీసుకొస్తానని చనిపోయిన యాగమ్మ ఆత్మకు శాంతి కలిగేలా తొందరలోనే సొసైటీకి సంబంధించి శుభవార్త తెస్తానని మాట్లాడటం జరిగింది. అంతేకాదు గత 28 రోజులు గా లెదర్ సొసైటీస్ షేర్ హోల్డర్లు రిలే నిరాహార దీక్షలు చేస్తే నేను గుర్తించి వారికి కూడా చెప్పడం జరిగింది మీరు చాలా ఇబ్బందుల్లో ఉన్నారు ఆర్థికంగా చితికిపోయి ఉన్నారు కాబట్టి ఖచ్చితంగా లెదర్ సొసైటీ షేర్ హోల్డర్లకు న్యాయం చేస్తాను నా మాట మీద నమ్మకంతో మీరు దీక్షలు విరమింప చేయాలని చెప్పడం కూడా జరిగింది. అంతలోనే ఉల్లిద్రి. యాగమ్మ గారు చనిపోవడం చాలా బాధాకరం.నా నియోజకవర్గంలో ఏ ఒక్క వర్గానికి గాని మతానికి గాని కులానికి గాని అన్యాయం జరిగిన సహించే ప్రసక్తే లేదని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్లెల గ్రూప్ అధినేత,దివ్యాంగుల రాష్ట్ర గౌరవ అధ్యక్షులు,తెదేపా నాయకులు డా. మల్లెల ఆల్ ఫ్రెడ్ రాజు గారు, జై భీమ్ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ముత్తు సుమాల, న్యూ లైఫ్ స్వఛరేద సంస్థ నిర్వాహకులు సామేలు, అజిత్,స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు పట్టణ అధ్యక్షులు మాచాని మహేష్,అంబేద్కర్, కదిరి కోట శాలెం, మొదలగు వారు పాల్గొన్నారు.

## రాజముద్ర అన్నదాత హక్కు కోటపాడులో పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ చేసిన స్టేట్ డైరెక్టర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి.

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**





ఆరుగాలం కష్టపడి ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేసే అన్నదాతకు రాజముద్రకు స్వతంత్ర భారతావని సమాజంలో అవినాభావ సంబంధం ఉన్నదని ఆంధ్రప్రదేశ్ కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. రీ సర్వే పూర్తి అయిన సిరివెళ్ల మండలం పరిధిలోని కోటపాడు గ్రామంలో తహసిల్దార్ విజయశ్రీ అధ్యక్షతన రైతన్నలకు రాజముద్ర ఉన్నటువంటి పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందరరేగా తహసిల్దార్ విజయ శ్రీ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నూతన పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేసిందని లక్షలాది రూపాయలు సాగు భూముల కొనుగోలుకై వెచ్చించి యాజమాన్య హక్కులు పొందిన రైతన్నలకు రాజముద్రకు ఎన్నో సంవత్సరాల చరిత్ర ఉన్నదని తెలియజేశారు. వన్ బి, అడంగల్ వంటి రెవెన్యూ రికార్డులు కావలసిన రైతన్నలు మనమిత్ర వాట్సప్ గవర్నెన్స్ ద్వారా పొందవచ్చని తహసిల్దార్ పేర్కొన్నారు. పబ్లిసిటీ పిచ్చి కోసం నాటి వైసిపి ప్రభుత్వం ప్రజా ప్రతినిధుల ఫోటోలు వేసుకొని రైతన్నలకు పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇచ్చిందని తెలుగుదేశం పార్టీ గుర్తించి రైతులకు సముచిత స్థానం కల్పించేందుకు రైతుల భూములకు హక్కుదారులు ఎవరో వారి ఫోటోలు ప్రభుత్వ రాజముద్ర ఉండాలన్న సదుద్దేశంతోనే నూతన పట్టాదార్ పాస్ పుస్తకాలు మంజూరు చేసిందన్నారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ చింతల రాఘవేంద్ర కుమార్ శర్మ ,తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు కల్లూరి శకుంతలమ్మ శేష ఓబులరెడ్డి, నీటి సంఘం వైస్ చైర్మన్ బూసిరెడ్డి, శ్రీనివాసరెడ్డి,గ్రామ వీఆర్వోలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జైన్ పరిశ్రమ ప్రారంభానికి ముందడుగు

**జైన్ ఇరిగేషన్ సంస్థకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు**

**జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా**

**నంద్యాల, జనవరి 02 : ఉదయం న్యూస్ ప్రతినిధి**



జూపాడు బంగ్లా మండలం తంగడంచ గ్రామ పరిధిలో ఉన్న జైన్ ఇరిగేషన్ సంస్థకు అవసరమైన మౌలిక సదుపాయాలను సమగ్రంగా కల్పించి పరిశ్రమ ప్రారంభానికి తగిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి స్పష్టం చేశారు. శుక్రవారం అమరావతి సచివాలయం నుండి పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ యువరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక వీడియో కానారేన్స్లో జైన్ ఇరిగేషన్ సంస్థ ఉత్పత్తి కార్యకలాపాలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందరరేగా పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ యువరాజ్ మాట్లాడుతూ సుమారు 623.40 ఎకరాల విస్తీర?ంలో విస్తరించి ఉన్న జైన్ ఇరిగేషన్ సంస్థలో డ్రిప్, స్ప్రింక్లర్ పరికరాల తయారీతో పాటు ఫ్రూట్ జ్యూస్ పరిశ్రమ పనులు ప్రారంభించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను అత్యవసర ప్రాతిపదికన సమకూర్చాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ముచ్చుమర్రి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం నుండి సుమారు 17 కిలోమీటర్ల పైప్లైన్ ద్వారా 0.155 టీఎంసీ నీటి సరఫరా కోసం అవసరమైన అంచనా వేసిన రూ.15 కోట్లను జైన్ ఇరిగేషన్ సంస్థే భరిస్తుందని, దీనికి సంబంధించిన ప్రతిపాదనలను పరిశీలించి అనుమతులు మంజూరు చేస్తామని తెలిపారు. అలాగే నందికొట్కూరు నుంచి ఓర్వకల్లు పరిశ్రమల హబ్కు వెళ్లే పైప్లైన్ ద్వారా నందికొట్కూరు ప్రాంతం నుండి జైన్ పరిశ్రమకు నీటిని డ్రా చేసుకునే అవకాశాలపై సాధ్యాసాధ్యాలను కూడా పరిశీలించాలని జిల్లా కలెక్టర్ను సూచించారు. జైన్ ఇరిగేషన్ పరిశ్రమకు నిరంతర విద్యుత్ సరఫరా కల్పించేందుకు 133 కేవీ సబ్ స్టేషన్ ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన ట్రాన్స్ఫార్మర్లు నెలకొల్పేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వచ్చే ఆరు నెలల లోపు సంస్థకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను పూర్తిస్థాయిలో అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ప్రిన్సిపల్ సెక్రెటరీ ఆదేశించారు.అనంతరం జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, జైన్ ఇరిగేషన్ సంస్థకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టేందుకు ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ మధుసూదన్ రెడ్డి, ఇరిగేషన్ ఎస్ఈ ప్రతాప్, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ సుధాకర్, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ మహబూబ్ బాషా, జైన్ ఇరిగేషన్ సంస్థ ప్రతినిధి మౌలాలిలతో కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సంబంధిత శాఖల మధ్య సమన్వయం సాధిస్తూ పనులను వేగవంతం చేసి, మౌలిక సదుపాయాల కల్పనను సకాలంలో పూర్తి చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

## విద్యారంగ సమస్యల పరిష్కరించమని రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమాలు చేస్తే విద్యార్థి యువజన నాయకుల పైన రౌడీషీట్ ఓపెన్ చేస్తారా??

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**




ఎమ్మిగనూరు పట్టణంలో గత ప్రభుత్వంలో తప్పుడు కేసులు పెట్టినవి మన ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఎత్తేస్తానని హామీ ఇచ్చి నేడు ఉద్యమాల పాత కేసులు తోడి విద్యార్థి నాయకుల పై రౌడీ షీట్ ఓపెన్ చేస్తారాకూటమి ప్రభుత్వం విద్యార్థులను మోసం చేస్తుందని ప్రశ్నిస్తే ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ నాయకుల పైన రౌడీషీటా?శాఖపట్నంలో ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ నాయకులపై ఓపెన్ చేసిన రౌడీషీట్ ను వెంటనే ఎత్తివేయాలివిద్యార్థి యువజన ఉద్యమాలు అణిచివేయాలని రాష్ట్ర ప్రభుత్వం పైన ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఆందోళన చేస్తున్న ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ నాయకుల పైన విశాఖపట్నంలో రౌడీషీట్ ఓపెన్ చేయడాన్ని ఖండిస్తూ ఎమ్మిగనూరు పట్టణంలో సిపిఐ కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్ ముఖ్య నాయకులు సమావేశంలో ఎఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి అబ్దుల్ ఖాదర్, పట్టణ నాయకులు గఫూర్ వారు మాట్లాడుతూ విద్యార్థులకు యువతకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం పైన పోరాటాలు నిర్వహిస్తున్నటువంటి ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ నాయకులపైన ఉద్యమాలకు సంబంధించిన పాత కేసులు తోడి నేడు విశాఖపట్నంలో ఐదు మంది విద్యార్థి యువజన నాయకుల పైన రౌడీషీట్ ఓపెన్ చేయడానికి ఖండించారు తక్షణమే ఓపెన్ చేసిన రౌడీషీట్ ను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.ఈ రాష్ట్రంలో అధికారంలో ఉన్న ఎమ్మెల్యేలు ఎంపీలు మినిస్టర్లు ఎమ్మెల్సీలు ముఖ్యమంత్రితో సహా చాలామంది పైన పదుల సంఖ్యలో కేసులు ఉన్నాయి వాటి ఆధారంగా వారి పైన రౌడీషీట్ ఓపెన్ చేస్తారా ఐజి గారు. విద్యార్థులకు యువజనలకు ఎన్నికలలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం పైన ప్రశ్నిస్తే,పాత కేసులు తోడి నేడు విద్యార్థి యువజన నాయకుల పైన రౌడీషీట్ ఓపెన్ చేయడాని ఖండించారు.గత రెండు సంవత్సరాల క్రితం వైసీపీ ప్రభుత్వం బైజు సంస్థతో చేసుకున్న ఒప్పందాన్ని రద్దు చేయాలని ఆందోళన చేసిన నాయకుల పైన అప్పటి ప్రభుత్వం కేసు పెట్టడం జరిగింది, నేడు రెండు సంవత్సరాల తర్వాత పాత కేసులు అన్నీ తోడి విద్యార్థి యువజన నాయకుల పైన విశాఖపట్నంలో రౌడీషీట్ ఓపెన్ చేశారని మండిపడ్డారు. వైయస్సార్సీపి ప్రభుత్వం విద్యార్థి యువజన నాయకుల పైన తప్పుడు కేసులు బనాయిస్తుంది మన ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే పెట్టేటువంటి కేసులు తొలగిస్తామని అనేక సభలలో సమావేశాలలో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు తన కుమారుడు నారా లోకేష్ ఎన్నికల సమయంలో విద్యార్థులకు యువజనలకు ఉపాధ్యాయులకు కార్మికులకు ఉద్యమాలు చేస్తున్నటువంటి అనేక సంఘాలకు హామీలు ఇచ్చారు నేడే అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎవరైతే తమ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు వాళ్లను అణిచివేయాలని ప్రభుత్వాన్ని ఈ రాష్ట్రంలో ప్రశ్నించేటువంటి వారు ఎవరు ఉండకూడదనేటువంటి నెపంతో రాష్ట్రంలో రెడ్బుక్ రాజ్యాంగాన్ని ఒక హిట్లర్ పరిపాలనను తలపిస్తూ రౌడీ షీట్లు పీడీ యాక్టు ఓపెన్ చేసి ఉద్యమాలను అణిచివేయాలని రాష్ట్ర ప్రభుత్వం చూస్తుందని మండిపడ్డారు,

దేశ చరిత్రలో విద్యార్థులతో పెట్టుకున్నటువంటి ప్రభుత్వాలు ఏవి కూడా నిలిచినటువంటి దాఖలాలు లేవు చంద్రబాబు నాయుడు నువ్వు విద్యార్థులతో పెట్టుకుంటున్నావు మేమేమీ మర్డర్లో మానభంగాలో రేపులో చేయలేదు విద్యారంగంలో ఉన్నటువంటి సమస్యలు పరిష్కరించాలని ఉద్యమాలు చేస్తున్నటువంటి నాయకుల పైన మీ ప్రభుత్వం రౌడీషీట్ ఓపెన్ చేస్తున్నారు. మీ పార్టీకి సంబంధించినటువంటి ఎమ్మెల్యేలు ఎంపీలు మినిస్టర్లు ఇంతమంది మీద ఎన్ని కేసులు ఉన్నాయో వాళ్ల మీద నువ్వు రౌడీషీట్ ఓపెన్ చేసావా ఏ రోజైనా మీ ప్రభుత్వంలో ఉన్నటువంటి వారికైతే ఒక రూలు ఎన్నికలలో ఇచ్చినటువంటి హామీలు అమలు చేయాలని మీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నటువంటి విద్యార్థి యువజన నాయకులకు ఒక రూల..విశాఖపట్నంలో ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ నాయకులపైన పెట్టిన రౌడీషీట్ ను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద పోరాటాలు నిర్వహిస్తామని ఈ సందరరేగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ నాయకులు అభి, బన్నీ, ఉదయ్, సురేష్,వేరేష్ తదితరులు పాల్గొన్నారు

## రెవెన్యూ డిపార్ట్మెంట్ పై గౌరవం,నమ్మకం మరింత పెరిగేలా ప్రజలకు సేవ చేయాలని

**జిల్లా కలెక్టర్ కె. హైమావతి రెవెన్యూ అధికారులకు సూచించారు**

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**

కలెక్టరేట్ కానారేన్స్ హాల్లో తెలంగాణ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం ట్రేసా ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేచేశారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ ట్రేసా క్యాలెండర్ ను ఆవిష్కరించి రెవెన్యూ ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ. ప్రజలకు ఎలాంటి సేవా అవసరమైన ముందు సంప్రదించేది రెవెన్యూ అధికారులనేనని, మీపై నమ్మకంతో మీ వద్దకు వచ్చే ప్రజలకు పరదర్శకంగా సేవలందించి రెవెన్యూ డిపార్ట్మెంట్ కు



మరింత మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు సమాధానంగా అందించడంలో ముందుండాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ భవ్య, కలెక్టరేట్ ఏవో రాజ్ కుమార్, ట్రేసా నాయకులు అబ్దుల్ రహమాన్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## సోషల్ వెలేఠ్ డిప్యూటీ డైరెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన వెలేఠ్ అసిస్టెంట్లు

**సీనియార్టీ జాబితాను విడుదల చేయడం పట్ల కృతజ్ఞతలు తెలియజేసిన వెలేఠ్ అసిస్టెంట్లు.**

**పత్తికొండ/తుగ్గలి:ఉదయం న్యూస్:**

కర్నూల్ జిల్లా సోషల్ వెలేఠ్ డిప్యూటీ డైరెక్టర్ రాధికను వెలేఠ్ అసిస్టెంట్లు శుక్రవారం రోజున మర్యాదపూర్వకంగా కలిశారు.పత్తికొండలోని సమీకృత సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహము నందు పదవ తరగతి విద్యార్థులలో ఉత్తీర?త శాతం పెంచడం కోసం విద్యార్థులతో ముచ్చటించి, విద్యార్థులకు సలహాలు సూచనల వంటి విలువైన విషయాలను డిప్యూటీ డైరెక్టర్ విద్యార్థులకు తెలియజేశారు.అనంతరం కర్నూలు జిల్లా వెలేఠ్ అసిస్టెంట్ అసోసియేషన్ తరపున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ, వెలేఠ్



అసిస్టెంట్ కు సంబంధించిన సీనియార్టీ జాబితాను విడుదల చేయడం పట్ల వెలేఠ్ అసిస్టెంట్స్ కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం డిడి మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో వెలేఠ్ అసిస్టెంట్స్ అందరూ చాలా బాగా పనిచేస్తున్నారని,గ్రామస్థాయిలో గ్రామాల అభివృద్ధిలోను మరియు ప్రజలకు పథకాలు అందజేయడంలోను వెలేఠ్ అసిస్టెంట్స్ కీలకపాత్ర పోషిస్తున్నారని తెలియజేశారు. అదేవిధంగా ప్రస్తుతం జరుగుతున్నటువంటి యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే గురించి మరియు ఫీజు రియంబర్స్మెంట్ గురించి ఆమె వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని అసిస్టెంట్ సోషల్ వెలేఠ్ ఆఫీసర్స్ అందరికీ వెలేఠ్ అసిస్టెంట్ అసోసియేషన్ తరపున శాలువా మరియు పుష్పగుచ్చముతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సోషల్ వెలేఠ్ ఆఫీసర్స్ బాబు, మద్దిలేటి,లీలావతి,వెంకట్ రాముడు మరియు హాస్టల్ వార్డెన్స్ మరియు వెలేఠ్ అసిస్టెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేసిన అధికారులు

**తుగ్గలి:ఉదయం న్యూస్:**

రాష్ట్ర ప్రభుత్వం రాజముద్రతో ప్రచురించిన నూతన పట్టాదారు పాసుపుస్తకాలు రెవెన్యూ అధికారులు రైతులకు అందజేశారు.శుక్రవారం రోజున తుగ్గలి మండల పరిధిలోని గల లింగనేని దొడ్డి గ్రామంలో రీ సర్వే పూర్తి అయిన రైతులకు తుగ్గలి మండల రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ మధుమతి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ వెంకటరాముడు లు రైతులకు




నూతన పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేశారు.

ఈ సందరరేగా వారు మాట్లాడుతూ రీ సర్వే పూర్తి అయిన ప్రతి ఒక్క రైతుకు రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాసుపుస్తకం ప్రభుత్వం అందజేస్తుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో రహిమాన్, బొందిమడుగుల ఉపసర్పంచ్ బోయ కవులమ్మ,తలారి రాముడు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేసిన బద్వేల్ ఆర్ డి ఓ చంద్ర మోహన్ తాసిల్దార్ ఉదయ భాస్కర్ రాజు

**బద్వేలు ఉదయం ప్రతినిధి**

బద్వేలు మండలం బయనపల్లిలో రైతులకు నూతన పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ...పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్డీవో చంద్రమోహన్, తాహసీల్దార్ ఉదయభాస్కర్ రాజు,టిడిపి మండల అధ్యక్షుడు బసిరెడ్డి రవి కుమార్ రెడ్డి...




## ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో పి.ఎం ఉష కార్యక్రమం.

**(అరకులోయ ఉదయం న్యూస్)...**

మండల కేంద్రంలోని ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ పట్టసి చలపతి రావు ఆధ్వర్యంలో పి.ఎం ఉష కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం లోనే భాగంగా వర్క్ షాప్ ఆన్ మెంటల్ హెల్త్ అవేర్నెస్ ఫర్ ఆన్లైన్ లెర్నర్స్ అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు.ఈ సందరరేగా కళాశాల ప్రిన్సిపాల్ పట్టసి చలపతిరావు మాట్లాడుతూ, మానసిక ఆరోగ్యం చాలా ముఖ్యమైనదని ఇది ప్రజలకు అవగాహన కల్పిస్తుందని, అన్నారు.సహాయం కోరడం చుట్టూ ఉన్న కలంకాన్ని తగ్గించి అవగాహనను పెంపొందిస్తుందని తెలిపారు.ముందస్తు జోక్యాన్ని ప్రోత్సహించి మొత్తం శ్రేయస్సును మెరుగు పరుస్తుందన్నారు.చికిత్స చేయని పరిస్థితులు యొక్క వినాశకర మైన ప్రభావాలను తగ్గిస్తుందని విద్యార్థులకు తెలియజేశారు.మానసిక ,శారీరక ఆరోగ్యం లోతుగా అనుసంధానించబడి రోజువారి జీవితం, సంబంధాలు ,ఉత్పాదకథలు ప్రభావితం చేస్తుందని బహిరంగ సంభాషణలు



ప్రోత్సహించడం ద్వారా జ్ఞానాన్ని పెంచవచ్చన్నారు.అలాగే సంరక్షణకు ప్రాప్యతను మద్దతు ఇవ్వడం ద్వారా అవగాహన సంతృప్తికరమైన జీవితాన్ని గడపడానికి దోహదపడుతుందని అన్నారు.అదేవిధంగా వైస్ ప్రిన్సిపల్ కె.శశి కుమార్ మాట్లాడుతూ మానసిక ఆరోగ్యం సరిగా లేకపోవడం శారీరక పరిస్థితులను మరింత దిగజార్చుతుందని అయితే మానసిక శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇవ్వడం తినడం, నిద్రపోవడం, వల్ల మొత్తం శారీరక ఆరోగ్యం పై సానుకూల ప్రభావాన్ని చూపుతుందని చెప్పారు.ఈ కార్యక్రమాన్ని ఎన్.ఎస్.ఎస్. పి.ఓ కె. బాలరాజు మాట్లాడుతూ మానసిక అనారోగ్యాల కారణాలు సంకేతాల గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రిసోర్స్ పర్సన్ ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సర్టిఫైడ్ ట్రైనర్ ఎన్. మాయావతి, మాట్లాడుతూ మానసిక ఆరోగ్యం అంటే మన ఆలోచనలు

, భావాలు, ప్రవర్తన, సమతుల్యతలో ఉండటం అదేవిధంగా శారీరిక ఆరోగ్యం లాగే మానసిక ఆరోగ్యం కూడా ఎంతో ముఖ్యమైనదని విద్యార్థులకు తెలియపరుస్తూ, రోజు వారి పనులను సక్రమంగా చేయడానికి, ఒత్తిడిని ఎదుర్కోవడానికి, ఇతరులతో మంచి సంబంధాలు కొనసాగించడానికి సరైన నిర?యాలు తీసుకోవడానికి మానసిక ఆరోగ్యం చాలా ముఖ్యమైందని అన్నారు.ఒత్తిడి, ఆందోళన,డిప్రెషన్, నిద్రలేమి, భయాలు, ఆత్మవిశ్వాస లోపం మానసిక సమస్యలకు ఇవి దారితీస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ సిహెచ్ రక్షిత, అజ్ఞాపకులు సీనియర్ అధ్యాపకులు కె. ధర్మారావు, కె. స్వర?లత . మురళీక ృష?, అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## కవిత చిట్ చాట్: కేసీఆర్ సభకు రాకపోతే బీఆర్ఎస్ పని ఖతం...

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



కేసీఆర్ తప్పు చేయకపోతే సభకు రావాలని కవిత అభిప్రాయం వ్యక్తం చేశారు. శాసనమండలి వద్ద మీడియా ప్రతినిధులతో కవిత ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ఈ సందరరేగా కేసీఆర్ అసెంబ్లీకి రాక పోవడంపై కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ సభకు రాకపోతే బీఆర్ఎస్ పని ఖతమైనట్లేనన్నారు. సభకు రాకుండా పిల్ల కాకులకు సభాసమయాన్ని వదలొద్దని కేసీఆర్కు సూచించారు. హరీష్ రావు కు ప్యాకేజీలు, అమ్ముకోవడం తప్ప ఏం తెలియదన్నారు. కేసీఆర్ పై రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను కూడా ఖండించారు. హరీష్ రావు, రేవంత్ రెడ్డి,సీఎం చాంబర్ లో అరగంట మాట్లాడుకున్నారని కవిత ఆరోపించారు. కేసీఆర్ మాత్రమే నీటి పంపకాలపై సమాధానం ఇవ్వగలడని కవిత స్పష్టం చేశారు. అసెంబ్లీలో ఫిక్సుడ్ మ్యాచ్ జరుగుతోందన్నారు. హరీష్ కు మాట్లాడే చాన్స్ ఇవ్వడం సరి కాదని కవిత స్పష్టం చేశారు. రేవంత్ వర్సెస్ హరీష్ అన్నట్లుగా అసెంబ్లీ నడవబోతోందని ఇది చాలా ప్రమాదకరమని కవిత వ్యాఖ్యానించారు. కేసీఆర్ అసెంబ్లీకి ఎందుకు రావడం లేదో తనకు తెలియదని తాను మాట్లాడి నాలుగు నెలలు అవుతోందన్నారు.

కవిత కేసీఆర్ పై డైరక్ట్ గా ఇలా మాట్లాడటం ఇదే మొదటి సారి. కేటీఆర్, హరీష్ లకు వదిలేస్తే ఆశలు వదిలేసుకోవాల్సిందేనని ఆమె చెప్పడం ఓ పాయింట్ అయితే..కేసీఆర్ తప్పు చేయక పోతే అసెంబ్లీకి రావాలని అనడం మరో పాయింట్. సాధారణంగా విపక్ష నేతలు,ఆయన అసెంబ్లీకి రావాలని డిమాండ్ చేసేవారు ఈ పాయింట్ తో విమర్శలు చేస్తారు. కానీ కవిత అలాంటి వ్యాఖ్యలు చేశారు అంటే కవిత కూడా బీఆర్ఎస్ పార్టీనే కాదు,కేసీఆర్ ను రాజకీయంగా ఎదుర్కొనేందుకు సిద్ధమయ్యారని అనుకోవచ్చు. బీఆర్ఎస్ పార్టీ సస్పెండ్ చేసిన తర్వాత కవిత తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. కానీ మండలి చైర్మన్ ఆమోదించలేదు. సాధారణంగా అయితే రాజీనామాను ఆమోదించాలి. కానీ ఇప్పుడు ఆమోదిస్తే ఉపఎన్నికలు వస్తాయి. లోకల్ ఎలక్షన్స్ పూర్తి అయిన తర్వాత ఆమోదించాలన్న ఆలోచనలో ఉన్నారేమో కానీ, పట్టించుకోలేదు. ఈ కారణంగా కవిత మరోసారి శాసనమండలి స్పీకర్ ను కలిసి తన రాజీనామాను ఆమోదించాలని మరోసారి కోరారు.

## ప్రజల ముఖంలో చిరునవ్వులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యం

**డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బడుగు బలహీన వర్గాల పేద ప్రజల ముఖంలో చిరునవ్వులు పూయిం చడమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏకైక లక్ష్యమని ఆదిశగా అడుగులువేయించేందుకుతామంతా కృషి చేస్తున్నట్లు డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి అన్నారు శుక్రవారం బద్వేల్ లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ప్రజలకు చెప్పినట్లుగా అమలుపరుస్తుందన్నారు.అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథ కాలు అందిచడమే చంద్రబాబు లక్ష్య మన్నారు.ఇప్పటికే బద్వేలు,పోరుమామిళ్ల పట్టణాల్లో అభివృద్ధి వేగం గా జరుగుతోందన్నారు.రోడ్లవిస్తరణవీధిలైట్లు,త్రాగునీటి సరఫరా, ప్రజా సమస్యల పరిష్కారానికి చేసిన కృషి అమోఘమన్నారు.ఇంకా అభివృద్ధిచేస్తామన్నారు.పట్టణంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ప్రత్యే కప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు,లోకేష్ నాయుడు బద్వేలు నియోజకవర్గ అభివృద్ధి కి సంపూర? సహకారం అందిస్తున్నారు.ప్రతి కుటుంబం లో సుఖసంతోషాలతో, ఆయురారోగ్యా లతో ఏడాదిపాటుఎలాంటిఆపదలుచోటుచేసుకోకుండా ఉండాలని కోరారు. విలేకరుల సమావేశంలో తెలుగు దేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు



## సీఎం రిలీఫ్ ఫండ్ బాధితులకు ఒక వరం

**ఉరుకుంద ఈరన్న మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ చెన్న బసప్ప**

**కౌతాళం ఉదయం న్యూస్ :**

మండలం లో అనారోగ్యంతో ఓ ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందిన బాధితులకు సంబంధించిన మెడికల్ ఖర్చులకు సంబంధించి దాదాపు 4 లక్ష 52 వేల ,769 రూపాయలు సి.యం రిలీఫ్ ఫండ్ ను కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి ఆదేశాల మేరకు ఉరుకుంద ఈరన్న మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ చెన్న బసప్ప కౌతాళం ఎడవల్లి కిరణ్ కుమార్ :-3.37.069 రూ, పొదలకుంట పూజారి మాంతమ్మ :-80.000 రూ,చూడి కమ్మరి మౌనేష్:-35.700 చెక్కులు ను అందజేశారు.వారు మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఒక వరమని బాధితులకు ఇంటి అత్యవసర సేవలకు ఉపయోగపడుతుందని అన్నారు. ముఖ్యమంత్రి కు కృతజ్ఞతలు తెలపాలని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో రమేష్ గౌడ్, రవి, కొట్రేష్ గౌడ్ మాజీ ఎంపీటీసీ కురుగౌడ. రహిమాన్ ఎరిగేరి మాజీ సర్పంచ్ శేఖర్,కామవరం సర్పంచ్ రంగస్వామి, బాపూరం వెంకటరెడ్డి,చూడి ఈరన్న, సిద్దు, మంజునాథ్, రాజాబాబు, సోమన్న, భీమయ్య, కోడిగుడ్ల రామాంజి, పూగ్గి నాగప్ప,తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీకి కేసీఆర్ మళ్లీ డుమ్మా:

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



తెలంగాణ అసెంబ్లీ సమావేశాలకు బీఆర్ఎస్ బాస్, మాజీ

సీఎం కేసీఆర్ మళ్లీ డుమ్మా కొట్టారు. నీళ్ల చర్చపై సవాల్ విసిరిన ఆయన..సభకు దూరమయ్యారు. గత నెల 29న ప్రారంభమైన అసెంబ్లీ సమావేశాలకు హాజరైన కేసీఆర్, కేవలం 7 నిమిషాలే సభలో ఉన్న సంగతి తెలిసిందే మెరుపులా వచ్చి వెళ్లిపోయారు.

ప్రతిపక్ష నేత గైర్హాజరుపై కాంగ్రెస్ నేతలు సెటైర్లు వేస్తున్నారు.

## ఖోఖో విభాగానికి అధ్యక్షునిగా మెహబూబ్ బాషా నియామకం : పస్పిల్ మున్నా



**ఆత్మకూర్ ఉత్తేజిత ఆత్మకూర్**

స్పోర్ట్స్ క్లబ్ లోని ఖోఖో విభాగానికి అధ్యక్షునిగా ఆత్మకూర్ పట్టణానికి చెందిన షేక్.మెహబూబ్ ను నియమించినట్లు ఆత్మకూర్ స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా తెలిపారు. ఈ సందరరేగా నూతన సంవత్సర%శీ% సందరరేగా ఆత్మకూర్ పట్టణంలోని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యురాలు మోమిన్.షబానా గారిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆత్మకూర్ పట్టణంలో నీ యన్టీఆర్ %ఖఎఖ% స్టేడియం లో ఖోఖో శిక్షణ లో విద్యార్థులను రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలో పాల్గొనేలా బాలబాలికలను శిక్షణ ఇస్తున్న మెహబూబ్ ను అభినందించారు. ఖోఖో సీనియర్ నేషనల్ క్రీడలో పాల్గొని ప్రస్తుతం %చీ×ూ% విభాగంలో కోచింగ్ పొందుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ స్టేడియం శిక్షకులు ఉపేంద్ర,రాజేష్ వీరితో పాటు నాగరాజు,విజయ్,హాజీ షరీఫ్, పాన్ మహమ్మద్ పాల్గొన్నారు

## మజి జిల్లా అధ్యక్షులు చేతుల మీదుగా బాలయ్య క్యాలెండర్ ఆవిష్కరణ

**కౌతాళం ఉదయం న్యూస్ ::**

మాజీ జిల్లా అధ్యక్షులు తిక్క రెడ్డి చేతులమీదుగా బాలయ్య క్యాలెండర్ ఆవిష్కరించారు. క్యాలెండర్ ఆవిష్కరణలో చెన్న బసప్ప. దివాకర్ రెడ్డి.కోట్రేస్ గౌడ్ పాల్గొన్నారు.ఈ క్యాలెండర్ ను నందమూరి అభిమానులు బాలయ్య సంఘము అధ్యక్షులు మరియు ముస్లిం మైనారిటీ సంఘం ముఖ్య కార్యదర్శి



అబ్దుల్ రెహమాన్ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. వారు మాట్లాడుతూ బాలయ్య నటన అదుతేమని ఎన్టీ రామారావు వారసుడిగా అతను స్థానాన్ని గెలుచుకున్నారని ఎమ్మెల్యేగా ఉంటూ బసవ తారక క్యాన్సర్ హాస్పిటల్ ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎన్నో సేవలు చేస్తున్నారని సినీ చరిత్రలో అదుతే నటన ప్రదర్శిస్తున్నారని మీరు బాలయ్య అభిమానానికి చాలా కృతజ్ఞుడు అని కొనియాడారు. అనంతరం కేక్ కట్ చేసి నూతన సం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన వనపర్తి ఎమ్మెల్యే.

**ఉదయం న్యూస్ వనపర్తి.**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి శుక్రవారం హైదరాబాదులో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందరరేగా వారు వనపర్తి నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు.వనపర్తి నియోజకవర్గ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులన్నింటికీ తాను పూర్తిస్థాయిలో సహకరిస్తారని ముఖ్యమంత్రి తెలిపినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు ఈ సందరరేగా ఎమ్మెల్యే మేఘారెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రిఎనుముల రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## కడమకుంట్ల నందు ఘనంగా సిపిఐ శత జయంతి ఉత్సవాలు

**తుగ్గలి: ఉదయం న్యూస్:**



తుగ్గలి మండల పరిధిలోని గల కడమకుంట్ల గ్రామం నందు సిపిఐ శత జయంతి ఉత్సవాలను సిపిఐ నాయకులు, కార్యకర్తల శుక్రవారం రోజున ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా సిపిఐ శత జయంతి ఉత్సవాలలో భాగంగా సిపిఐ జండాలను వారు ఆవిష్కరించారు. సిపిఐ శతజయంతి వేడుకలలో భాగంగా గ్రామ పెద్ద సిపిఐ సీనియర్ నాయకులు బొజ్జులు ను సిపిఐ నాయకులు ఘనంగా సన్మానించారు. అదేవిధంగా గ్రామంలో గల 25 సిపిఐ సీనియర్ నాయకులను వారు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సిపిఐ శత జయంతి వేడుకలలో భాగంగా వారు మాట్లాడుతూ ప్రజల,రైతుల సమస్యలను పరిష్కరించడంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని వారు తెలియజేశారు. 100 సంవత్సరాలుగా ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ ఎంతోమందికి ధైర్యాన్ని నింపిందని వారు తెలియజేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లి పార్టీ మనుగడకు మరింత గట్టి పునాది వేయాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నబి రసూల్, తుగ్గలి మండల సిపిఐ కార్యదర్శి సుల్తాన్,మండల సమితి నాయకులు రోల్లపాడు వెంకటేష్,గ్రామ సర్పంచ్ మస్తాన్ బి,సిపిఐ నాయకులు భీమ లింగప్ప,వెంకటేష్,నాగరాజు, హనుమంతు,బాలు,కాసిం తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపాలెం-కోటప్పకొండ రహదారి నిర్మాణం

**నరసరావుపేట, ఉదయం న్యూస్, జనవరి 02:**



నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు కోరిక మేరకు డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ ఇచ్చిన హామీ ప్రకారం కొత్తపాలెం-కోటప్పకొండ రోడ్డుపై యుద్ధప్రతిపాదికన పనులు జరుగుతున్నాయి. త్వరలో పవన్ కళ్యాణ్ కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామి దర్శనం అనంతరం ఆ రోడ్డును ప్రారంభించనున్నారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ రహదారి పూర్తి కావడంతో ప్రాంతీయ ప్రజలకు మంచి రహదారి సౌకర్యం కలగనుంది.

## వీర్ బాల్ అవార్డు గ్రహీత శివానిను అభినందించిన మార్కెట్ యార్డ్ డైరెక్టర్ తుగ్గలి రంగ

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా వీర్ బాల్ అవార్డు గ్రహీత హొసూరు ఉప్పర శివానిను పత్తికొండ మార్కెట్ యార్డ్ డైరెక్టర్,రాష్ట్ర శాలివాహన యువసేన వర్కింగ్ ప్రెసిడెంట్ తుగ్గలి రంగా పత్తికొండ నందు శుక్రవారం రోజున అభినందించారు. ఈ సందర్భంగా తుగ్గలి రంగా మాట్లాడుతూ నిరుపేద కుటుంబం నుంచి ఎదిగి రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డును స్వీకరించడం చాలా గొప్ప విషయమని ఆయన తెలియజేశారు. మనం సాధించాలి అన్న బలమైన సంకల్పం ఉంటే ఏదైనా సాధించవచ్చని ఆయన తెలియజేశారు. ముందు ముందు రోజులలో మరిన్ని అవార్డులు పొందాలని ఆయన శివానికు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శివాని కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గత ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి పబ్లిసిటీ కోసం




**నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ..ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**

ఆళ్లగడ్డ మండలం అహోబిలం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం %AP% రి సర్వే ప్రాజెక్టు నూతన పట్టాదారు పాసు బుక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు...ఎక్కడపడితే అక్కడ పబ్లిసిటీ పిచ్చితో గత ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి పబ్లిసిటీ కోసం పాసుబుక్కుల పైన సర్వే రాళ్లపై ఎక్కడపడితే అక్కడ పబ్లిసిటీ పిచ్చితో ప్రజాధనాన్ని వృధా చేశారని తెలిపిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు...మన ప్రభుత్వం అలా కాదని ప్రజలకు ఉపయోగపడే విధంగా మన సీఎం చంద్రబాబు నాయుడు గారు, పాసుబుక్కులపై ఎవరి ఫోటోలు లేకుండా రాజముద్రతో పాస్ బుక్కులు ఈరోజు పంపిణీ చేయడం జరిగిందని, చంద్రబాబు నాయుడు గారు ప్రజాధనాన్ని వృధా చేయరు అని ప్రజలకు ఉపయోగపడే పనులు చేస్తారని తెలిపిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు..అహోబిలంలో ఇందిరమ్మ కాలనిలో త్రాగునీటి సమస్య ఉందని ప్రజలు తెలియజేయడం జరిగింది వెంటనే అధికారులతో మాట్లాడి ఆ సమస్యను పరిష్కరించాలని తెలిపిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు, అలాగే అహోబిలంలో సీసీ రోడ్లు డ్రైనేజ్ కాలువలు నీటి సమస్య ఎక్కడా లేకుండా 100% చేసి చూపిస్తానని ప్రజలకు హామీ ఇచ్చిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు... అహోబిలంలో గత ప్రభుత్వంలో వైసిపి నాయకులు ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసి లాడ్జిలు ఇల్లు కట్టుకోవడం జరిగిందని, ఎవరైతే ప్రభుత్వ స్థలాలను కబ్జా చేశారో వారికి ఆర్డిఓ గారితో నోటీసులు ఇప్పించి కాళీ చేపించడం జరుగుతుందని ఇల్లు లేని పేద ప్రజలకు ఆ స్థలాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపిన ఎమ్మెల్యే భూమ అఖిలప్రియ గారు...

# పుష్ప గుచ్ఛాలేకు బదులు పుస్తకాలు

### పల్నాడు జిల్లా అధికారుల ఆదర్శవంతమైన నూతన సంవత్సర వేడుకలు

**నరసరావుపేట, ఉదయం న్యూస్, జనవరి 02 :**



పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా ఇచ్చిన పిలుపు సాకారమైంది. ఆంగ్ల నూతన సంవత్సరాది శుభాకాంక్షలు చెప్పడానికి వచ్చే వారు పుష్ప గుచ్ఛాలేకు బదులుగా పుస్తకాలను బహుకరించాలని ఆమె కోరగా, జిల్లా అధికారులు ఆ పిలుపును స్ఫూర్తిగా తీసుకున్నారు. కలెక్టరేట్‌లో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో జిల్లాలోని వివిధ శాఖల అధికారులు కలెక్టర్ శుక్లాకి పుస్తకాలతో శుభాకాంక్షలు తెలిపారు. ఈ క్రమంలో మొత్తం 1300 నోటు పుస్తకాలు, డిక్షనరీలు, పెద్దబాల శిక్షలు, పాఠశాల, కళాశాల విద్యార్థులకు ఉపయోగ పడే వివిధ రకాల స్టడీ మెటీరియల్స్‌ను కలెక్టర్‌కు అందజేశారు. విద్యార్థులకు చేరనున్న జ్ఞాన నిధి అధికారుల నుంచి అందిన ఈ పుస్తకాలను సద్వినియోగం చేస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ కృతికా శుక్లా తెలిపారు. వీటిని వివిధ ప్రభుత్వ వసతి గృహాల విద్యార్థులకు పంపిణీ చేస్తారు. "పుష్ప గుచ్ఛాలు కొద్ది సేపటికే వాడిపోతాయి, కానీ పుస్తకాలు ఎందరో విద్యార్థుల భవిష్యత్తును తీర్చి దిద్దుతాయి. ఈ సంప్రదాయం విద్యార్థులలో పఠనాసక్తిని పెంపొందిస్తుంది." అని కలెక్టర్ కృతిక శుక్లా ఈ సందర్భంగా అభిప్రాయ పడ్డారు. పర్యావరణానికి మేలు చేస్తూ, విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పడేలా కలెక్టర్ తీసుకున్న ఈ నిర?యంపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తం అవుతున్నాయి.

## మండల విద్యాశాఖ అధికారుల ఆధ్వర్యంలో ఎస్టియు 2026 డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



2026 నూతన సంవత్సర సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఎస్టీయూ హొళగుంద పల్లె వాణి న్యూస్ మండల శాఖ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారుల చేతుల మీదుగా శుక్రవారం రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్.టి. యు)యొక్క డైరీ మరియు క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది.
79 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన సంఘం మరియు ఉపాధ్యాయ సంక్షేమం కోసం విద్యారంగ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నటువంటి రాష్ట్రోపాధ్యాయ సంఘం యొక్క నూతన సంవత్సర క్యాలెండర్ మరియు డైరీ ఆవిష్కరణ కార్యక్రమం స్థానిక ఎం ఆర్ సి నందు జరిగింది. ఉపాధ్యాయ వర్గంలో ఉన్న ప్రతి ఒక్కరికి ఉపయోగపడేలా ఎస్.టి.యు సంఘం 2026 డైరీ ని రూపొందించడం జరిగిందని, ప్రతి ఒక్కరూ ఎస్టియు డైరీ తీసుకోవాలని ఆ డైరీ ఉపాధ్యాయులకు చాలా చక్కగా ఉపయోగపడుతుందని తెలియచేయడం జరిగింది.
ప్రతి ఉపాధ్యాయుడు తన వంతు కర్తవ్యాన్ని నిర్వహించి హొళగుంద మండల విద్యారంగానికి మరియు విద్యార్థులకు తమ వంతుగా సేవలు అందించాలని ఎస్టియు 79 సంవత్సరాలు గా అనునిత్యం రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం మరియు విద్యారంగ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ఏకైక సంఘం ఎస్టీయు. మండల విద్యాశాఖ అధికారి 2 కబీర్ సాబ్ చేతుల డైరీ మరియు క్యాలెండర్ ఆవిష్కరించబడింది. డైరీ మరియు దాని అనుబంధ పుస్తకం యొక్క విలువలను ఎస్ టి యు నాయకులు ఈ కార్యక్రమంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ సుంకన్న, రిటైర్డ్ సీనియర్ ప్రధానోపాధ్యాయులు జే రమేష్ సార్, మండల అధ్యక్ష, కార్యదర్శులు డి పాండురంగ, కే శరణబసప్ప, ఆర్థిక కార్యదర్శి కే శ్రీనివాసులు, సీనియర్ నాయకులు జి దొడ్డ బసప్ప , ఎస్ పోతరాజు, వై వెంకటేష్, డి చిన్నప్పరెడ్డి, కె ఆర్ నాగరాజు శెట్టి,ఈరన్న, బి గాజిలింగప్ప, జె శేఖర్ అప్ప, బి టి ఖలందర్, యూనిస్ భాష, తిప్పేరుద్ర,ఎం కళ్యాణ్,ఎస్ కిరణ్ బాబు, జి యాదవ్, వెంకటసుబ్బయ్య, శివ కృషు?డు, రామాంజనేయులు,అశోక్, బసవరాజు, జగదీష్, నాగరాజ్, చిరంజీవి, ఉపాధ్యాయులు సంధ్య, సింధుజ, హైమావతి, తదితరులు పాల్గొన్నారు.

# విప్లవాత్మక నిర్ణయాలకు ఇదే సమయం !

క్యాలెండర్లు మారుతూ ఉంటాయి. అయితే ప్రజల జీవితాలు ఏ మేరకు మారాయి..ఎంతమేరకు మనం చేసిన పాలన ప్రజల ఇతోధిక అభివృద్ధికి దోహదపడిందో అన్నది పాలకులు ఆత్మపరిశీలన చేసుకోవాలి. ఏటేటా ప్రజల జీవనం ఛిద్రం అవుతున్నా, సరైన నిర్ణయాలు తీసుకోక పోవడం వల్ల దేశం నానాటికీ దిగజారి పోతోంది. అన్ని రంగాలు కుదేలవుతున్నాయి. ప్రధానంగా విద్య,వైద్యరంగాల్లో పెనుమార్పులు ఏవీ కానరావడం లేదు. ఇదంతా కేవలం పాలకులు లోపభూయిష్ట నిర్ణయాల కారణంగానే చూడాలి. ప్రభుత్వాలు వస్తున్న ఆదయాలను అభివృద్ధి వైపు కాకుండా ఓటు బ్యాంక్‌కు ఉయోగపడే పథకాలకు మళ్లించడం వల్ల అప్పుల్లో కూరుకుపోతున్నాం. దేశం యావత్తూ ఇదే పరిస్థితి ఉంది. సంక్షేమం పేరుతో చేస్తున్న విన్యాసాల కారణంగా పురోగమనం తగ్గింది. కనీసం రోడ్లు వేయలేని దురవస్థలు చూస్తున్నాం. తెలుగు రాష్ట్రాల్లోనూ పరిస్థితులు ఆందోళనకరంగానే ఉన్నాయి. పరిశ్రమల ఏర్పాటుకానీ, ఉపాధి కల్పన కానీ ప్రజల ఆకాంక్షలకు తగ్గట్టుగాలేవు. దీంతో ప్రజల జీవన ప్రమాణాలు ఏమాత్రం పెరగడం లేదు. మరోవైపు పరిశ్రమల పేరు చెప్పి, కార్పొరేట్లకు భూ సంతర్పణ కొనసాగుతోంది. గిట్టుబాటు ధరలు లేక రైతాంగం ఆందోళన చెందుతోంది. ప్రభుత్వ వైద్య రంగాన్ని కార్పొరేట్లకు అప్పచెప్పడానికి పాలకులు పరుగులు తీస్తున్నారు. విశాఖ ఉక్కును ప్రైవేటీకరించే కుట్రలు ఆగలేదు. 2025లో జరిగిని తీరును చూస్తూ 2026లో ఏదో అద్భుతం జరుగుతుందని అనుకోవడానికి లేదు. నూతన సంవత్సరం 2026లోకి అడుగుపెట్టాం. గత కాలపు అనుభవాలు పాఠాలుగా మార్చుకోవడానికి, గుణపాఠాలు నేర్చుకుని ముందుకు అడుగు వేయడానికి ఇది సరైన సమయం! 2025వ సంవత్సరం మన ముందుంచిన కఠోర వాస్తవాలు నూతన సంవత్సరానికి స్పష్టమైన హెచ్చరికగా నిలుస్తున్నాయి. అసమానతలు ప్రమాదకర స్థాయికి చేరడం, నిరుద్యోగం తీవ్రమవ్వడం, కార్పొరేట్ దురాశలతో ప్రజల జీవనాధారాలు కుదేలవడం, పాలకుల రాజకీయాలు కార్పొరేట్ల లాభాల ఆశలతో జత కలవడం ఇవన్నీ గత ఏడాది సాధారణ ప్రజల జీవితాన్ని నేరుగా ప్రభావితం చేసిన అంశాలు. దేశ సంపదలో నలభై శాతం కేవలం ఒక్క శాతం మంది వద్ద కేంద్రీకృత మవ్వడం, మరోవైపు కోట్లాది మంది కూడు,గూడు,గుడ్డ,విద్య-వైద్యం వంటి మౌలిక అవసరాలు కూడా తీరని దుస్థితి నెలకొంది. ఈ సమస్యలను పరిష్కరించాల్సిన పాలకులు దానికి భిన్నంగా తమ పాలన సాగిస్తున్నారు. విద్య, ఉపాధి రంగాలు అత్యంత దయనీయ స్థితికి చేరాయి. ఇప్పటివరకు అంతో, ఇంతో విశ్వాసం పొందిన న్యాయ వ్యవస్థ గత కాలపు ఖ్యాతి మసకబారుతుండటం ఆందోళనకర పరిణామం. నూతన విద్యావిధానం పేరుతో మూతబడిన బడులు మళ్లీ తెరుచుకోవాలని, చరిత్ర, విజ్ఞానశాస్త్రాలను పెంపొందించాలని, విద్యారంగం శాస్త్రీయ భావనలతో కొత్త పుంతలు తొక్కాలని, వేయి ఆలోచనలు వికసించి భావి తరాల ప్రగతికి బాటలు వేయాలని ప్రజలు కోరుకుంటున్నారు. ప్రజల జీవనోపాధికి గ్యారంటీ ఇచ్చే ఉద్యోగ, ఉపాధి రంగాలు కొత్త సంవత్సరంలోనైనా పూర్తిస్థాయిలో విరాజిల్లాలన్నది ప్రజల ఆకాంక్ష! గణాంకాల మాయాజాలం కాకుండా, తమ గౌరవాన్ని కాపాడే నిజమైన అభివృద్ధి జరగాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఆర్థిక సంస్కరణలతో ఇప్పటికే అరకొరగా మారిన కార్మిక హక్కులను లేబర్‌కోడ్‌లతో పూర్తిగా దిగమింగడానికి ప్రభుత్వం సిద్ధమైంది. ఎపి రాజధాని అమరావతి నగర నిర్మాణం ఇంకా భూమి చుట్టే తిరుగోతంది.

## నేడు కోటప్పకొండలో పౌర?మి గిరి ప్రదక్షిణ

**నరసరావుపేట, ఉదయం న్యూస్, జనవరి 02 :**




పౌరమిని పురస్కరించుకుని ఈ నెల 3వ తేదీన కోటప్పకొండ త్రికోటేశ్వరస్వామి గిరి ప్రదక్షిణ నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. ఉదయం 5 గంటలకు ప్రారంభమయ్యే ఈ ప్రదక్షిణలో పాల్గొనే భక్తుల కోసం ఘాట్ రోడ్డులోని విజయ గణపతి ఆలయం వద్ద అల్పాహారం, మంచినీటి సౌకర్యాలు ఏర్పాటు చేశారు. గిరి ప్రదక్షిణ పూర్తయిన అనంతరం భక్తులు నేరుగా స్వామివారిని దర్శించుకోవచ్చని నిర్వాహకులు వెల్లడించారు.

## ఆళ్లగడ్డ ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన ఆలయ ఈవో

### పుష్పగుఛరే అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సాయి జయచంద్రారెడ్డి, నాగేంద్ర

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**



సిరివెళ్ల మండల పరిధిలోని సర్వ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం ఈవో సాయి జయచంద్రారెడ్డి మరియు మహాదేవపురం గ్రామానికి చెందిన నాగేంద్ర.. ఆళ్లగడ్డ ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన సంవత్సరం సందర్భంగా శుక్రవారం ఆళ్లగడ్డలో ఎమ్మెల్యేను కలిసి పుష్పగుఛరే అందజేశారు. ఈ సందర్భంగా వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహాదేవపురం గ్రామస్తులు కూడా పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ డిపోలో జాతీయ రహదారి భద్రతా మాసం మొదలుపెట్టారు

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



ఎమ్మిగనూరు పట్టణంలో ఈ భద్రత మాత ృత్సవం జరుగుతుంది. ఇందులో శిక్షణతో భద్రత సాంకేతికత ద్వారా పరివర్తన కార్యక్రమంలో డిపో మేనేజర్ శ్రీ మద్దిలేటి నాయుడు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి టౌన్ ఎస్ఐ బి మధుసూదన్ గారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. డ్రైవర్లకు ముఖ్య సూచనలు ఎస్ఐ గారు సూచించారు. రహదారిలో డ్రైవర్లు ప్రతి ఒక్కరిని చూసుకుంటూ వారిని కాపాడుకుంటూ తమ విధులు నిర్వర్తించాలని ఏపీఎస్ఆర్టీసీకి మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు.

# లోన్ వడ్డీ రేట్లు పెంపు..

కొత్త ఏడాదిలో మీరు హెూమ్ లోన్, పర్సనల్ లోన్ వంటివి తీసుకోవాలని భావిస్తున్నారా? మీకో అలర్ట్. ఐసీఐసీఐ బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్ సహా మరో రెండు బ్యాంకులు వడ్డీ రేట్లను పెంచాయి. ఆయా బ్యాంకుల్లో కొత్త వడ్డీ రేట్లు ఏ విధంగా ఉన్నాయో ఇప్పుడు మనం తెలుసుకుందాం. రుణాలు తీసుకునే వారికి పలు బ్యాంకులు ఝలక్ ఇచ్చాయి. ఎంపిక చేసిన టెన్యూర్లపై మార్జినల్ కాస్ట్ ఆఫ్ లెండింగ్ రేట్లు పెంచాయి. దీంతో రుణాలపై వడ్డీ రేట్లు పెరుగుతాయి. అందులో ఐసీఐసీఐ బ్యాంక్ 10 బేసిస్ పేయింట్ల మేర ఎంసీఎల్ఆర్ రేటు పెంచింది. ఆ తర్వాత పంజాబ్ నేషనల్ బ్యాంక్ 5 బేసిస్ పాయింట్లు, బ్యాంక్ ఆఫ్ ఇండియా 5 బేసిస్ పాయింట్ల మేర వడ్డీ పెంచింది. ఈ క్రమంలో జనవరి 1, 2024 తర్వాత ఐసీఐసీఐ బ్యాంక్, పీఎన్బీ, బ్యాంక్ ఆఫ్ ఇండియా, యెస్ బ్యాంకుల్లో లేటెస్ట్ ఎంసీఎల్ఆర్ రేట్లు ఏ విధంగా ఉన్నాయో తెలుసుకుందాం.

ఐసీఐసీఐ బ్యాంక్ లెండింగ్ రేట్లు..

ఐసీఐసీఐ బ్యాంక్ వెబ్ సైట్ ప్రకారం.. ఎంసీఎల్ఆర్ రేటును 10 బేసిస్ పాయింట్లు పెంచింది. జనవరి 1, 2024 నుంచే అమలులోకి వచ్చాయి. కొత్త రేట్ల ప్రకారం ఓవర్ నైట్ రేటు 8.6 శాతం, నెల రోజుల ఎంసీఎల్ఆర్ రేటు 8.6 శాతానికి పెంచింది. అలాగే మూడే నెలలో ఎంసీఎల్ఆర్ రేటు 8.55 శాతం నుంచి 8.65 శాతానికి పెంచింది. ఆరు నెలల ఎంసీఎల్ఆర్ రేటు 9 శాతం, ఏడాది ఎంసీఎల్ఆర్ రేటును 9.10 శాతానికి పెంచింది. పంజాబ్ నేషనల్ బ్యాంక్.. బంజాబ్ నేషనల్ బ్యాంక్ ఎంసీఎల్ఆర్ రేటును 5 బేసిస్ పాయింట్లు పెంచింది. కొత్త రేట్లు జనవరి 1, 2024 నుంచే అమలులోకి తీసుకొచ్చింది.



దీంతో ఓవర్ నైట్ ఎంసీఎల్ఆర్ రేటు 8.25 శాతానికి పెంచింది. నెల రోజుల ఎంసీఎల్ఆర్ రేటు 8.30 శాతం, మూడు నెలల ఎంసీఎల్ఆర్ రేటు 8.40 శాతం, ఆరు నెలల ఎంసీఎల్ఆర్ రేటు 8.60 శాతం, ఏడాది ఎంసీఎల్ఆర్ రేటును 8.70 శాతానికి పెంచింది.

యెస్ బ్యాంక్.. యెస్ బ్యాంకులో ఎంసీఎల్ఆర్ కొత్త రేట్లు జనవరి 1, 2024 నుంచే అమలులోకి వచ్చాయి. ఓవర్ నైట్ ఎంసీఎల్ఆర్ రేటు 9.2 శాతంగా ఉంది. నెల రోజుల ఎంసీఎల్ఆర్ వడ్డీ రేటు 9.45 శాతం, మూడు నెలల ఎంసీఎల్ఆర్ రేటు 10 శాతం, ఆరు నెలల ఎంసీఎల్ఆర్ రేటు 10.25 శాతం, ఏడాది ఎంసీఎల్ఆర్ రేటు 10.50 శాతంగా ఉన్నాయి. బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్ సైట్ ప్రకారం.. జనవరి 1, 2024 నుంచి ఎంసీఎల్ఆర్ రేటును 5 బేసిస్ పాయింట్లు పెంచుతున్నట్లు బ్యాంక్ తెలిపింది. దీంతో ఓవర్ నైట్ ఎంసీఎల్ఆర్ రేటు 8 శాతానికి చేరింది. నెల రోజుల ఎంసీఎల్ఆర్ రేటు 8.25 శాతం, మూడు ఎంసీఎల్ఆర్ వడ్డీ రేటు 8.40 శాతం, ఆరు నెలల ఎంసీఎల్ఆర్ 8.60 శాతంగా ఉండగా.. ఏడాది ఎంసీఎల్ఆర్ రేటు 8.80 శాతంగా ఉంది.

# డీమ్యాట్ అకౌంట్ ఉందా?




ఈక్విటీ మార్కెట్లో పెట్టుబడులు పెట్టేందుకు తప్పనిసరిగా డీమ్యాట్ అకౌంట్ ఉండాలి. అయితే, డీమ్యాట్ ఖాతా కలిగిన వారు ఈ విషయం కచ్చితంగా తెలుసుకోవాలి. అలా జరిగినట్లయితే మీ అకౌంట్ ఇనాక్టివ్ గా మారిపోతుంది. దీంతో షేర్లు కొనడం, అమ్మడం చేయలేరు. అప్పుడు ఏం చేయాలంటే?

డీమ్యాట్ అకౌంట్ లేదా ట్రేడింగ్ అకౌంట్ అనేవి స్టాక్ మార్కెట్లు, మల్టీ కమేడిటీ ఎక్స్ఛేంజీల్లో షేర్లు, సెక్యూరిటీలు కొనడం, అమ్మడం చేసేందుకు అవకాశం కల్పిస్తాయి. డీమ్యాట్ అకౌంట్ ద్వారానే ఈక్విటీ మార్కెట్లలో పెట్టుబడులు పెట్టవచ్చు. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్, మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ లో ట్రేడింగ్ చేసేందుకు వీలవుతుంది. అయితే, మీ డీమ్యాట్ అకౌంట్ డార్మాంట్ గా మారిపోయే ప్రమాదం ఉంది. వరుసగా 12 నెలల పాటు మీ డీమ్యాట్ ఖాతా ద్వారా ఎలాంటి ట్రేడింగ్ జరగకపోతే మీ అకౌంట్ ఇనాక్టివ్ గా మారిపోతుంది. ఆ వివరాలు తెలుసుకుందాం. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) 2023, జూన్ 30న జారీ చేసిన సర్క్యులర్ ప్రకారం.. ట్రేడింగ్ అకౌండ్ వరుసగా 12 నెలల పాటు ఎలాంటి ట్రాన్సాక్షన్లు చేయకుండా ఇనాక్టివ్ గా ఉంటే దానిని స్టాక్ బ్రోకర్లు డార్మాంట్ అకౌంట్ గా పరిగణిస్తారు. ఆ తర్వాత షేర్లు కొనడం, అమ్మడం వంటివి చేయలేరు. తిరిగి తమ ఖాతాను రీయాక్టివేట్ చేసుకునే వారుకు అకౌంట్ ఫ్రీజ్ లోనే ఉంటుంది. ఎన్ఎస్ఈ జారీ చేసిన ఈ సర్క్యులర్ ఇతర స్టాక్ ఎక్స్ఛేంజీలకు సైతం వర్తిస్తుంది. ట్రేడింగ్ అంటే స్టాక్ ఎక్స్ఛేంజీల నుంచి సెక్యూరిటీలను కొనుగోలు చేయడం, అమ్మడం ఉంటుంది. అందులో ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్, షేర్లు, బాండ్లు, కమోడిటీల వంటివి ఉంటాయి.

మళ్లీ ఎలా యాక్టివేట్ చేసుకోవాలి?

వరుసగా 12 నెలల పాటు ఎలాంటి ట్రాన్సాక్షన్లు చేయకపోవడం వల్ల మీ డీమ్యాట్ అకౌంట్ డార్మాంట్ అకౌంట్ గా మారిపోయినప్పుడు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. తిరిగి మీ ఖాతాను రియాక్టివేట్ చేసుకోవచ్చు. అయితే, ఇది ఎన్ని రోజుల పాటు ఇనాక్టివ్ స్టేజ్ లో ఉందో దానిపై ఆధారపడి ఉంటుందని స్టాక్ బ్రోకర్స్ చెబుతున్నారు. సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా ప్రకారం.. ఇందులో రెండు రకాలుగా ఉన్నాయి. మొదటిది.. మీ డీమ్యాట్ ఖాతా 12 నెలల నుంచి 24 నెలల వలకు డార్మాంట్ అకౌంట్ గా మారడం. రెండోది 24 నెలలకుపైగా మీ ఖాతా నిద్రాణం లో ఉండిపోవడం. మొదటి కేసులో.. 12 నెలల నుంచి 24 నెలల మధ్య ఉన్నట్లయితే దానిని ఈజీగానే ఇ-మెయిల్ లేదా ఫోన్ కాల్ ద్వారా యాక్టివేట్ చేసుకోవచ్చు. ఇందులో వన్ టైమ్ పాస్ట్ వర్డ్ ప్రాసెస్ సైతం అందుబాటులో ఉంటుంది. ఇది పూర్తిగా స్టాక్ బ్రోకర్, ఇన్వెస్టర్ మధ్య జరుగుతుంది. 24 నెలల తర్వాత రియాక్టివేట్ కోసం రిక్వెస్ట్ చేస్తే మాత్రం రీ-కేవైస్ చేయాల్సి ఉంటుంది. అలాగే వ్యక్తిగతంగా వెరిఫికేషన్ పూర్తి చేయాలి. ఈ ప్రక్రియను ఆన్ లైన్ ద్వారా పూర్తి చేయవచ్చు.

# క్రెడిట్ స్కోర్ చెక్ చేస్కుంటున్నారా?




లోన్ తీసుకునే వారికి, క్రెడిట్ కార్డులు పొందాలనుకున్నా.. తక్కువ వడ్డీకి రుణం కావాలన్నా.. క్రెడిట్ స్కోరు కీలక పాత్ర పోషిస్తుందన్న సంగతి తెలిసిందే. ఇది 750 కంటే ఎక్కువ ఉంటే.. మెరుగైన క్రెడిట్ హిస్టరీ ఉన్నట్లు భావిస్తారు. అయితే దీనిని ఎలా చెక్ చేసుకోవాలో చాలా మందికి తెలియదు.

ఇప్పుడు ఫోన్‌పే యూపీఐ యాప్‌లోనే క్రెడిట్ స్కోరు చెక్ చేసుకునే వీలుంది. ప్రముఖ ఫిన్‌టెక్ సంస్థ ఫోన్‌పే యూజర్ల అవసరాలకు అనుగుణంగా కొత్త కొత్త ఫీచర్లు తీసుకొస్తోంది. తాజాగా క్రెడిట్ అనే ఒక కొత్త ఫీచర్ లాంచ్ చేసింది. దీంట్లో సిబిల్ స్కోరుతో పాటు క్రెడిట్ స్కోరు బిల్లు.. రుణ చెల్లింపుల సమాచారాన్ని సమర్థంగా నిర్వహించుకోవచ్చు. ఇంకా క్రెడిట్ కార్డుల నిర్వహణ, బిల్ పేమెంట్స్, రుణ వాయిదాల చెల్లింపుల వివరాల్ని కూడా ఈ ఫీచర్‌తో సమర్థంగా మేనేజ్ చేసుకోవచ్చని తెలిపింది ఫోన్‌పే. ఇప్పుడు ఈ యాప్‌లో ఉచితంగానే సిబిల్ స్కోరు చెక్ ఎలా చేసుకోవాలనే దాని గురించి తెలుసుకుందాం. ఫోన్‌పే యాప్ ఓపెన్ చేయగానే.. హెూం పేజీలోనే క్రెడిట్ అనే ట్యాబ్ కనిపిస్తుంది. ఒకవేళ అది కనిపించకుంటే యాప్ అప్డేట్ చేసుకోవాలి. క్రెడిట్‌పై క్లిక్ చేస్తే.. క్రెడిట్ స్కోరు ఫర్ ఫ్రీ అనే ఆప్షన్ కనిపిస్తుంది. దాని కింద చెక్ నౌ అనే బటన్‌పై క్లిక్ చేయాలి. క్రెడిట్ స్కోరు మీకు అక్కడ కనిపిస్తుంది. ఈ స్కోరును ఎక్స్‌పీరియెన్ క్రెడిట్ బ్యూరో అందిస్తుంది. ఈ స్కోరుతో పాటు సకాలంలో పేమెంట్స్, క్రెడిట్ వినియోగ పరిమితి, క్రెడిట్ ఏజ్, క్రెడిట్ మిక్స్, లోన్ ఎంక్వైరీలు వంటి ఇతర సమాచారం కూడా చూసుకోవచ్చు.

ఈ ఫీచర్లో మేనేజ్ క్రెడిట్స్, లోన్ ప్రొఫైల్, పేమెంట్ డ్యూస్ వంటి 3 ఆప్షన్లు కనిపిస్తాయి. వీటితో క్రెడిట్ కార్డుల మేనేజ్‌మెంట్, రుణ చెల్లింపులు వంటి సమాచారం సమర్థంగా నిర్వహించుకోవచ్చని తెలిపింది ఫోన్‌పే. సంబంధిత సమాచారాన్ని ఎంటర్ చేసి ఎప్పటికప్పుడు బిల్, ఈఎంఐ పేమెంట్ స్థితి సమీక్షించుకోవచ్చు కూడా. అయితే ఫోన్‌పేలో లాగిన అయ్యాక.. ఫోన్ నంబర్.. పాన్ కార్డుతో లింక్ అయిన నంబర్ ఒకటే అయి ఉండాలి. ఇక సిబిల్ స్కోరు లోన్ రావడంలో.. క్రెడిట్ కార్డుల్ని పొందడంలో కీలకంగా వ్యవహరిస్తుంటుందన్న సంగతి తెలిసిందే. 750 ఆపైన క్రెడిట్ స్కోరు ఉంటే.. మెరుగైనదిగా భావిస్తుంటారు. అంతకంటే తక్కువ ఉంటే యావరేజ్, బిలో యావరేజ్ కేటగిరీల కింద ఉంటుంది. మంచి క్రెడిట్ స్కోరు ఉంటే ఈజీగా లోన్లు రావడమే కాకుండా.. ఎక్కువ లిమిట్‌తో క్రెడిట్ కార్డులు పొందొచ్చు. ఇంకా.. లోన్ వడ్డీ రేట్లలో రాయితీ కూడా ఉండొచ్చు. దీంతో తక్కువ వడ్డీకే రుణాలు పొందే వీలుంటుంది.

# ఆ స్కీమ్‌తో అధిక లాభం!

ప్రభుత్వ రంగ బ్యాంక్ అయిన పంజాబ్ నేషనల్ బ్యాంక్ న్యూఇయర్ గిఫ్ట్ అందించింది. తమ కస్టమర్లకు డిపాజిట్లపై వడ్డీ రేట్లను పెంచింది. ఈ స్పెషల్ స్కీమ్ ద్వారా అధిక వడ్డీ రేట్లు కల్పిస్తోంది. అయితే మరో స్కీమ్ లో వడ్డీ రేటు కోత పెట్టింది. తాజా వడ్డీ రేట్ల సవరణ వివరాలు ఇప్పుడే తెలుసుకోండి.

ప్రభుత్వ రంగ దిగ్గజ బ్యాంక్ పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్బీ) తమ కస్టమర్లకు నూతన సంవత్సర గిఫ్ట్ అందించింది. రూ.2 కోట్ల లోపు ఉండే ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను సవరించింది. తాజాగా పలు టెన్యూర్లపై వడ్డీ రేట్లను ఏకంగా 45 బేసిస్ పాయింట్ల మేర పెంచింది. ఇదే సమయంలో మరికొన్నింటిపై తగ్గించింది. ఈ సవరించిన కొత్త వడ్డీ రేట్లు జనవరి 1, 2024 నుంచే అమలులోకి వచ్చినట్లు వెల్లడించింది.

వడ్డీ రేట్లు పెరిగిన టెన్యూర్లు ఇవే.. పంజాబ్ నేషనల్ బ్యాంక్ తాజాగా వివిధ టెన్యూర్లపై వడ్డీ రేట్లు పెంచింది. అందులో 180 రోజుల నుంచి 270 రోజుల మెచ్యూరిటీ టెన్యూర్ పై జనరల్ కస్టమర్లకు వడ్డీ రేటు 5.5 శాతంగా ఉండగా దానిని 6 శాతానికి పెంచింది. అలాగే 271 రోజుల నుంచి ఏడాది లోపు ఉండే డిపాజిట్లపై వడ్డీ రేటును గరిష్ఠంగా 45 బేసిస్ పాయింట్లు పెంచింది. దీంతో ప్రస్తుతం 5.80 శాతంగా ఉన్న వడ్డీ రేటు 6.25కి చేరింది. అలాగే 400 రోజుల టెన్యూర్ గల డిపాజిట్లపై వడ్డీ రేటును 45 బేసిస్ పాయింట్లు పెంచి 6.80 శాతం నుంచి 7.25 శాతానికి చేర్చింది. అయితే, ఇదే సమయంలో 444 రోజుల స్పెషల్ స్కీమ్ వడ్డీ రేట్లను తగ్గించింది. 45 బేసిస్ పాయింట్లు కోత పెట్టి ప్రస్తుతం 7.25 శాతం ఉన్న వడ్డీ రేటును 6.80 శాతానికి తగ్గించింది.




# సైన్యంలో చేరిన దొంగ.. సైలెంట్‌గా చోరీలు.. ప్రధానితో ఫోటో!



ఇజ్రాయెల్‌పై గాజా స్ట్రిప్ నుంచి ఆకస్మిక దాడి చేసిన హమాస్ మిలిటెంట్లను నామరూపాలు లేకుండా చేయాలని ఇజ్రాయెల్ సైన్యం కంకణం కట్టుకుని యుద్ధంలోకి దిగింది. అయితే ఈ యుద్ధంలో ఇజ్రాయెల్‌కు అనుకోని షాక్ ఎదురైంది. ఎందుకంటే తన సైన్యంలోనే ఓ దొంగ చొరబడ్డాడు. ఆర్మీలో పని చేస్తూనే ఆయుధాలు, మందు గుండు.. సైలెంట్‌గా ఎత్తుకెళ్లాడు. చివరికి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. ఇజ్రాయెల్ హమాస్ యుద్ధం 3 నెలలుగా కొనసాగుతూనే ఉంది. గాజా స్ట్రిప్‌ను అష్ట దిగ్బంధనం చేసిన ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్.. హమాస్ ఉగ్రవాదులను వెంటాడి మరీ హతమార్చుతోంది. ఈ క్రమంలోనే ఇజ్రాయెల్ చేస్తున్న చిన్న చిన్న పొరపాట్ల వల్ల.. హమాస్ చెరలో ఉన్న ఇజ్రాయెల్ సహా ఇతర దేశాల ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. మరోవైపు.. హమాస్ ఉగ్రవాదులు కూడా ఇజ్రాయెల్ సైన్యానికి అప్పుడప్పుడు ఝలక్ ఇస్తున్నారు. అయితే తాజాగా బయటికి వచ్చిన ఓ విషయం ఇజ్రాయెల్ సైన్యానికి పెద్ద షాక్‌ను ఇచ్చింది. ఇజ్రాయెల్ సైన్యంలోకి చొరబడిన ఓ దొంగ ఆయుధాలు, మందుగుండు సామాగ్రిని ఎత్తుకెళ్లాడు. 35 ఏళ్ల రాయ్ యాఫ్రాఖ్ అనే వ్యక్తి ఇజ్రాయెల్ సైన్యం నుంచి ఆయుధాలు ఎత్తుకెళ్తూ ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్‌కు అడ్డంగా బుక్ అయ్యాడు. అతని గురించి ఆరా తీసిన ఇజ్రాయెల్ ఆర్మీ.. ఎట్టకేలకు పట్టుకుంది. ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్‌లోనే పనిచేస్తున్నట్లు ఫేక్ ఐడీ కార్డ్ సృష్టించుకున్న రాయ్ యాఫ్రాఖ్.. సైన్యంలో పనిచేస్తూనే తన పని కానిచ్చాడు. ఇజ్రాయెల్ సైన్యానికి చెందిన తుపాకులు, మందుగుండు సామగ్రిని దొంగిలించి బ్లాక్ మార్కెట్‌లో విక్రయించాలని పకడ్బందీ ప్లాన్ వేశాడు. ఈ క్రమంలోనే అక్టోబరు 7 వ తేదీన ఇజ్రాయెల్‌పై హమాస్ దాడితో ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ -ఐడీఎఫ్ ఆయుధాగారం అయిన బెల్ ఆఫ్ ఆర్మ్స్‌లోకి వెళ్లేందుకు ప్రణాళికలు వేసుకున్నాడు. ముందుగా సైన్యాధికారి దుస్తులు ధరించిన రాయ్ యాఫ్రాఖ్.. సైన్యంలోకి చొరబడ్డాడు. ఈ క్రమంలోనే ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు, రక్షణమంత్రి యోవ్ గలాంట్ హెలికాప్టర్‌లో సైన్యాన్ని కలిసేందుకు వెళ్లగా.. అదే అదనుగా భావించిన రాయ్ యాఫ్రాఖ్.. వారి దగ్గరకు వెళ్లి ఫొటోలు కూడా తీసుకున్నాడు. అతని ప్లాన్‌కు ఆ ఫొటోలు మరింత సపోర్ట్‌గా నిలిచాయి. సైన్యంలో ఉన్నతాధికారి హెూదాతో ఒక ఫేక్ ఐడీ కార్డును తయారు చేసుకున్నాడు. ఇక ఇజ్రాయెల్ సైన్యంలో కీలకంగా వ్యవహరించాడు.

ఇజ్రాయెల్‌పై హమాస్ ఉగ్రవాదులు చేసిన దాడుల తర్వాత.. గాజాలో చేపట్టిన ఆపరేషన్‌లలోనూ పాల్గొన్నాడు. ఈ ఆపరేషన్లలో కొన్ని టీమ్‌లను ముందుండి నడిపించాడు కూడా. ఇక గాజాలో సొరంగాల్లో ఇజ్రాయెల్ సైన్యంతో కలిసి పాల్గొన్నాడు. గాయాలైన ఇజ్రాయెల్ సైనికులకు ప్రథమ చికిత్సలు కూడా చేశాడు. యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్, షిన్‌బెట్ సీక్రెట్ ఏజెంట్‌గా తనను తాను ఇజ్రాయెల్ సైనికులకు పరిచయం చేసుకున్నాడు. సమయం దొరికినపుడల్లా అసాల్ట్ రైఫిళ్లు, పిస్టళ్లు, తూటాలు, మందు గుండు సామగ్రి.. స్మోక్ గ్రనేడ్లను ఎత్తుకెళ్లేవాడు. ఎవరికీ అనుమానం రాకుండా చోరీలు చేసేవాడు. వీటితోపాటు హమాస్ ఉగ్రవాదులను చంపిన తర్వాత వారి వద్ద ఉండే తుపాకులు, తూటాలను ఎత్తుకొచ్చేవాడు. అయితే ఇజ్రాయెల్ సైన్యానికి చెందిన ఆయుధాలు, మందుగుండు సామాగ్రి మాయమవడాన్ని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ పసిగట్టింది. దీంతో గత నెల 17 వ తేదీన సైనికులు, ఆయుధాలపై ఐడీఎఫ్ నిఘా పెట్టింది. ఈ క్రమంలోనే ఆదివారం రాయ్ యాఫ్రాఖ్ ఐడీఎఫ్‌కు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. ఈ విషయాన్ని టైమ్స్ ఆఫ్ ఇజ్రాయెల్, ఛానల్-12 ధృవీకరించాయి. అనంతరం రాయ్ యాఫ్రాఖ్‌ను అదుపులోకి తీసుకుని విచారణ జరిపింది. అతని ఇంట్లో భారీగా తుపాకులు, ఐఈడీలు, గ్రనేడ్లను స్వాధీనం చేసుకున్నట్లు టెల్ అవీవ్ పోలీసులు తెలిపారు. రాయ్ యాఫ్రాఖ్‌పై మోసం, దొంగతనం సహా 5 అభియోగాలు మోపినట్లు వెల్లడించారు. ఈ అభియోగాలతో రాయ్ యాఫ్రాఖ్‌కు గరిష్ఠంగా 36 ఏళ్ల జైలు శిక్షపడే అవకాశముందని న్యాయ నిపుణులు చెబుతున్నారు. అయితే తాను ఎలాంటి తప్పు చేయలేదని.. స్వచ్ఛందంగా ఇజ్రాయెల్ సైన్యంలో పని చేసేందుకే వచ్చినట్లు చెప్పుకొచ్చాడు.

# సునామీ భయాలు

సోమవారం సంభవించిన భారీ భూకంపం జపాన్‌ను చిన్నాభిన్నం చేసింది. ఆ తర్వాత వరుసగా ప్రకంపనలు చోటు చేసుకుంటుండటంతో జపాన్ వాసులు నిద్రలేని రాత్రిని గడిపారు. సోమవారం నుంచి 155 సార్లు భూ ప్రకంపనలు చోటు చేసుకున్నాయంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇక ఈ భారీ భూకంపం ధాటికి ఆస్తి, ప్రాణ నష్టం భారీగానే ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి. మరోవైపు.. సునామీ రావచ్చనే హెచ్చరికలు మరింత భయాన్ని కలిగిస్తున్నాయి. కొత్త సంవత్సరం వేళ ప్రపంచం అంతా ఆనందంలో మునిగిపోతుంటే జపాన్ మాత్రం వరుస భూకంపాలతో వణికిపోయింది. సోమవారం భారీ భూకంపం ధాటికి కకావికలమైన జపాన్‌లో ఆ తర్వాత వరుసగా ప్రకంపనలు చోటు చేసుకుంటూనే ఉన్నాయి.

ఇప్పటివరకు 155 సార్లు జపాన్‌లో భూమి కంపించినట్లు అక్కడి అధికారులు వెల్లడించారు. ఇక భూకంపం ధాటికి వేల ఇళ్లు, భవనాలు నేలకూలాయి. మరికొన్ని పాక్షికంగా ధ్వంసం అయ్యాయి. మరోవైపు.. మృతుల సంఖ్య కూడా పెరుగుతుండటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.

ఇప్పటివరకు జపాన్ భూకంపాల్లో చనిపోయిన వారి సంఖ్య 20 దాటినట్లు స్థానిక అధికారులు తెలిపారు. అయితే ఈ మరణాల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని చెప్పారు. ఇక భూకంప తీవ్రత ఎక్కువగా ఉన్న సముద్ర తీర ప్రాంతం అయిన ఇషికావాలో మరణాల సంఖ్య భారీగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. అయితే జపాన్ వాతావరణ సంస్థ సోమవారం జారీ చేసిన సునామీ హెచ్చరికల తీవ్రతను తగ్గించడం కాస్త ఊరట కల్పిస్తోంది. కానీ మరోసారి భూ ప్రకంపనలు, సునామీ వచ్చే ప్రమాదం ఉందని జపాన్ వాతావరణ శాఖ తెలిపింది. ఈ హెచ్చరికల నేపథ్యంలో సముద్ర తీర ప్రాంతాల్లో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

ఇషికావా ప్రిఫెక్చర్‌లోని పలు నగరాల్లో సునామీ అలలను స్థానిక అధికారులు గుర్తించారు. వాజిమా ప్రాంతంలో 1.2 మీటర్లు, కనజావా ప్రాంతంలో 90 సెంటీమీటర్ల ఎత్తులో అలలు ఎగిసిపడ్డట్లు తెలిపారు. ఇషికావాలో 50 కి పైగా ఇళ్లు కుప్పకూలినట్లు సమాచారం వచ్చినట్లు స్థానిక ఫైర్ కేంద్రం వెల్లడించింది. మరోవైపు వాజిమా నగర కేంద్రంలో ఉన్న ఓ భవనంలో మంటలు చెలరేగి మరో 50 స్టోర్లు, ఇళ్లకు కూడా వ్యాపించినట్లు అధికారులు తెలిపారు. తీర ప్రాంతమైన ఇషికావా, దాని చుట్టుపక్కల ప్రాంతాల్లో సోమవార సాయంత్రం 4 గంటలకు 7.6 తీవ్రతతో భూకంపాలు వరుసగా వచ్చాయని జపాన్ వాతావరణ సంస్థ వెల్లడించింది. దీంతో జపాన్ వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో రోడ్లపై పగుళ్లు ఏర్పడ్డాయి. నీటి సరఫరా పైప్‌లైన్లు దెబ్బతినడం, విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడినట్లు చెప్పారు. బుల్లెట్ రైలు సేవలు నిలిచిపోగా.. మొబైల్ నెటవర్క్‌లు కూడా ఆగిపోయినట్లు పేర్కొన్నారు.

మరోవైపు ఇషికావా ప్రిఫెక్చర్‌లోని షికా న్యూక్లియర్ పవర్ ప్లాంట్‌లో పేలుడు సంభవించిందని న్యూక్లియర్ రెగ్యులేషన్ అథారిటీ తెలిపింది. దీంతో ట్రాన్స్‌ఫార్మర్ నుంచి వచ్చే కరెంట్ ఆగిపోయిందని.. కానీ బ్యాకప్ సిస్టమ్‌లను ఉపయోగించుకొని 2 అణు రియాక్టర్‌లు పని చేస్తున్నట్లు పేర్కొంది. మరోవైపు.. జపాన్‌లో సంభవించిన భూకంపం ప్రభావం దక్షిణ కొరియాను కూడా తాకిందని ఆ దేశ అధికారులు వెల్లడించారు. దక్షిణ కొరియా తీర ప్రాంతాల్లో పలు చోట్ల సునామీ అలలను గుర్తించినట్లు అధికార వర్గాలు తెలిపాయి. మరోసారి భారీ ఎత్తున అలలు ఎగిసిపడే అవకాశం ఉందని హెచ్చరికలు జారీ చేశాయి. తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించాయి. జపాన్‌లో సోమవారం సంభవించిన భూకంపాల్లో భారీగా నష్టం సంభవించినట్లు ఆ దేశ ప్రధాని ఫుమియో కిషిదా తెలిపారు. చాలా మంది ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. భవనాలు కూలిపోయాయని.. అగ్ని ప్రమాదాలు సంభవించినట్లు పేర్కొన్నారు. భూకంప ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు



కొనసాగుతున్నాయని.. వాటిని స్వయంగా తానే పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. కుప్పకూలిన భవనాల కింద చిక్కుకున్న వారిని రక్షించేందుకు ప్రయత్నిస్తున్నట్లు వెల్లడించారు.

# జైలులో షాక్..



పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఇప్పటికే పాక్ ప్రధానిగా పని చేసిన ఇమ్రాన్ ఖాన్ మరోసారి ఎన్నికల్లో పోటీ చేసి గెలిచి మరోసారి ప్రధాని పదవిని చేపట్టాలని భావించినా.. ఆ ఆశలు అడియాశలు అయ్యే అవకాశాలు కల్పిస్తున్నాయి. మరికొన్ని రోజుల్లో జరగనున్న పాక్ జాతీయ ఎన్నికలకు సంబంధించి ఇమ్రాన్ ఖాన్ దాఖలు చేసిన నామినేషన్‌ను తిరస్కరిం చింది. ఆయన రెండు స్థానాల నుంచి పోటీ చేసేందుకు నామ పత్రాలు దాఖలు చేయగా.. ఆ రెండు పాకిస్థాన్‌లో రాజకీయ వేడి రాజుకుంటోంది. వచ్చే నెలలో జరగనున్న పాక్ ఎన్నికల్లో పోటీకి మాజీ ప్రధానులు పోటీ పడుతున్నారు. ఇప్పటికే వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తానని పాక్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ వెల్లడించారు. ఈ క్రమంలోనే ఆయన లండన్ నుంచి పాక్‌కు తిరిగి వచ్చి ఎన్నికల ప్రచార ర్యాలీల్లో పాల్గొం టున్నారు.

దీంతోపాటు గతేడాది ప్రధాని పదవి నుంచి అనర్హుడిగా ప్రకటించబడిన ఇమ్రాన్ ఖాన్ కూడా పోటీ చేస్తానని చెప్పారు. ప్రస్తుతం తోషాఖానా కేసులో జైలులో ఉన్న ఇమ్రాన్ ఖాన్‌కు బిగ్ షాక్ తగిలింది. ఆయన వేసిన 2 నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. దీంతో ఇమ్రాన్ ఖాన్ ఎన్నికల్లో పోటీ చేస్తారా లేదా అనేదానిపై సందిగ్ధం నెలకొంది. లాహెూర్ (ఎన్ఏ- 122), మియావలీ (ఎన్ఏ- 89) స్థానాల నుంచి ఇమ్రాన్ ఖాన్ నామినేషన్ వేశారు. అయితే తోషాఖానా అవినీతి కేసులో దోషిగా తేలడంతో ఐదేళ్లపాటు ఎన్నికల్లో పోటీ చేయకుండా ఆయనపై పాకిస్థాన్ ట్రయల్ కోర్టు అనర్హత వేటు వేసింది. అయితే ఈ తీర్పును ఇమ్రాన్ ఖాన్ ఇస్లామాబాద్ హైకోర్టులో అప్పీల్ చేయగా.. దానిపై స్టే విధించింది. అయితే తోషాఖానా కేసులో ఇమ్రాన్ ఖాన్‌కు పడిన మూడేళ్ల శిక్షను నిలిపేస్తూ ఇస్లామాబాద్ హైకోర్టు తీర్పునిచ్చినా ఎన్నికల సంఘం నామినేషన్లు తిరస్కరించడం గమనార్హం. దీంతోపాటు నామినేషన్లలో ఆయనను ప్రతిపాదించిన వారు సంబంధిత నియోజకవర్గా లకు చెందినవారు కాదనే అభ్యంతరాలు, ఇతర అభియో గాలు ఉన్నాయి. అయితే ఆయన సంబంధిత అభ్యంతరా లతో ఏకీభవించిన ఎన్నికల రిటర్నింగ్ అధికారులు.. ఆయన నామినేషన్లను తిరస్కరించినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. ఇక ఇమ్రాన్ ఖాన్‌తోపాటు పలు కీలక నేతల నామినేషన్లను కూడా ఎన్నికల సంఘం తిరస్కరిం చింది. మాజీ విదేశాంగ మంత్రి షా మహ్మద్ ఖురేషీ, మరో మాజీ మంత్రి హమ్మద్ అజర్ నామినేషన్లు కూడా తిరస్కరణకు గురయ్యాయి. అయితే తిరస్కరణకు గురైన నామినేషన్లకు సంబంధించి వారు జనవరి 3 వ తేదీ లోపు అప్పీల్ చేసే అవకాశాన్ని కల్పించారు. జనవరి 10 వ తేదీలోపు అప్పీలేట్ ట్రైబ్యునల్ దీనిపై నిర్ణయం తీసుకోనుంది. ఇక ఈ ఏడాది ఫిబ్రవరి 8 వ తేదీన పాకిస్థాన్‌లో ఎన్నికలు జరగనున్నాయి.



# ఔచిత్యం కోసం పోరాడాల్సి వస్తుందో..!?

**2027 వరల్డ్?కప్ తర్వాత వన్డే ఫార్మాట్ మనుగడ కష్టమే**

**టీమ్ఇండియా మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్**

ప్రపంచకప్ తర్వాత వన్డే ఫార్మాట్ మనుగడ, ఔచిత్యం కోసం పోరాడాల్సి వస్తుందని టీమ్ఇండియా మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ అభిప్రాయపడ్డాడు. ముఖ్యంగా టీమ్ఇండియా స్టార్ ప్లేయర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ వంటి దిగ్గజాలు వన్డే ఫార్మాట్?కు రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత ఈ పరిస్థితి తలెత్తుతుందని అన్నాడు. ఓ హిందీ యూట్యూబ్ ఛానెల్?కు ఇచ్చిన ఇంటర్వ్యూలో అశ్విన్ ఈ వ్యాఖ్యలు చేశాడు."విరాట్, రోహిత్ విజయ్ హజారే ట్రోఫీలో ఆడడం చాలా చర్చకు దారితీసింది. అయితే టీ20 లీగ్‌ల విస్తరణ, టెస్ట్ క్రికెట్‌కు ఇప్పటికే వాటికంటూ ఒక ప్రత్యేక స్థానం ఉంది. 50 ఓవర్ల ఫార్మాట్‌కు ఉన్న విలువ క్రమంగా తగ్గిపోతోంది. 2027 ప్రపంచకప్ తర్వాత వన్డేల భవిష్యత్తుపై నాకు నమ్మకం లేదు. వన్డే ఫార్మాట్ గురించి నేను కాస్త ఆందోళన చెందుతున్నాను. వాస్తవానికి నేను విజయ్ హజారే ట్రోఫీని ఫాలో అవుతున్నాను. కానీ నేను సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీని ఫాలో అయినంతగా విజయ్ హజారే ట్రోఫీని అనుసరించడం కాస్త కష్టంగా ఉంది. అలాగే ప్రేక్షకులు ఏ ఫార్మాట్?లో క్రికెట్ ను చూడాలనుకుంటున్నారో మనం తెలుసుకోవాలి. టెస్ట్ క్రికెట్?కు ఇంకా స్పేస్ ఉందని నేను భావిస్తున్నాను. కానీ వన్డే క్రికెట్?కు మాత్రం స్థానం లేదని నేను గట్టిగా నమ్ముతున్నాను." అని అశ్విన్ తెలిపాడు.కోహ్లీ, రోహిత్ (ఇద్దరూ కలిపి 86 వన్డే సెంచరీలు) రిటైర్ అయిన తర్వాత వన్డే ఫార్మాట్ భవిష్యత్తుపై ఆందోళన వ్యక్తం చేశాడు అశ్విన్. కోహ్లీ, రోహిత్ విజయ్ హజారే ట్రోఫీలో ఆడుతున్నారని, దాంతో క్రీడాభిమానులు విజయ్ హజారే ట్రోఫీని చూడటం ప్రారంభించారని అన్నాడు. ఏదైనా క్రీడ ఎల్లప్పుడూ వ్యక్తుల కంటే గొప్పదని మనకు తెలుసని, కానీ కొన్నిసార్లు ఈ ఆటగాళ్లు (రోహిత్-కోహ్లీ) ఆటను ఆసక్తిగా మార్చడానికి తిరిగి రావాల్సి ఉంటుందని వ్యాఖ్యానించాడు. "విజయ్ హజారే ట్రోఫీ వాస్తవానికి ఒక దేశీయ పోటీ. దీనిని ఎక్కువ మంది ఫాలో అవ్వరు (చూడరు). కానీ విరాట్, రోహిత్ ఆడుతున్నందున ఈ ట్రోఫీని చూస్తున్నారు. వారు వన్డే ఫార్మాట్?కు గుడ్ బై చెప్పేస్తే పరిస్థితి ఏంటి?. 50 ఓవర్ల క్రికెట్ ఒక అదుతేమైన ఫార్మాట్. ఇన్నింగ్స్‌ను ఎలా చక్కదిద్దాలో తెలిసిన మహేంద్ర సింగ్ ధోనీ వంటి ఆటగాడిని ఈ ఫార్మాట్ సృష్టించింది. వన్డే ఫార్మాటే ఎంఎస్ ధోని లాంటి ఆటగాళ్లకు అవకాశం కల్పించింది. ధోనీ చివరిలో చెలరేగిపోవడానికి ముందు 10-15 ఓవర్ల పాటు సింగిల్స్ తీసేవాడు. ఇప్పుడు ధోని లాంటి ఆటగాళ్లు లేరు. అలా ఆడాల్సిన అవసరం కూడా లేదు. ఎందుకంటే మీరు రెండు కొత్త బంతులతో ఆడుతున్నారు. సర్కిల్ లోపల ఐదుగురు ఫీల్డర్లతో ఆడుతున్నారు." అని అశ్విన్ గుర్తు చేసుకున్నాడు. అలాగే ఐసీసీ తన క్యాలెండర్?ను పునర్ పరిశీలించాలని అశ్విన్ కోరాడు. వన్డే ఫార్మాట్ నిరుపయోగంగా మారిందన్నాడు. ప్రతి ఏటా ఆదాయం కోసం ఒక ఐసీసీ టోర్నమెంట్ జరుగుతోందని అన్నాడు. కానీ ఫిఫా ఎలా చేస్తుందో చూడండని పేర్కొన్నాడు. "ఫుట్?బాల్ లీగ్‌లు (ఈపీఎల్, లా లిగా, సీరీ ఏ, బుండెస్లిగా) జరుగుతున్నాయి. వారు ప్రతి నాలుగేళ్లకు ఒకసారి ప్రపంచకప్‌ను నిర్వహిస్తారు. ప్రపంచకప్ ఒక ప్రతిష్ఠాత్మక టోర్నమెంట్ కాబట్టి దానికి విలువ ఉంది. అయితే క్రికెట్?లో మరీ ఎక్కువ ద్వైపాక్షిక సిరీస్‌లు, ఎక్కువ ప్రపంచ కప్‌లు నిర్వహించడం కొంచెం అతిగా అనిపిస్తుంది. రాబోయే టీ20 ప్రపంచకప్‌లో టీమ్ ఇండియా వర్సెస్ యూఎస్ఏ, టీమ్ ఇండియా వర్సెస్ నమీబియా వంటి మ్యాచ్‌లు ఒక రకంగా క్రికెట్?కు ప్రేక్షకులను దూరం చేస్తాయి. నిజంగా వన్డే క్రికెట్‌కు ప్రాముఖ్యం తీసుకురావాలనుకుంటే టీ20 ఎక్కువగా ఆడి ప్రతి నాలుగేళ్లకు ఒకసారి వన్డే ప్రపంచకప్ పెట్టండి." అని అశ్విన్ తన అభిప్రాయాన్ని తెలిపాడు.

# షమీకి మళ్లీ జట్టులోకి ఛాన్స్ !!



భారత్ పేసర్ మొహమ్మద్ షమీకి మంచి రోజులు వచ్చే అవకాశాలున్నాయి. త్వరలోనే అతడు భారత జట్టులో పునరాగమనం చేయనున్నాడు. భారత క్రికెట్ నియంత్రణ మండలి కొత్త రూట్ ఎంచుకున్నట్లు తెలుస్తోంది. పాత ప్లేయర్లకు మళ్ళీ అవకాశాలు ఇచ్చేందుకు రంగం సిద్ధం చేస్తోంది. గౌతమ్ గంభీర్ కారణంగా జట్టుకు దూరమైన ప్లేయర్ల అందరిని మళ్లీ తీసుకువచ్చేందుకు భారత క్రికెట్ నియంత్రణ మండలి ప్లాన్ చేస్తున్నట్లు నేషనల్ మీడియాలో కథనాలు వస్తున్నాయి. చాలా రోజులుగా టీమిండియా కు దూరం అయిన మహమ్మద్ షమీ, జట్టులోకి రీ ఎంట్రీ ఇవ్వనున్నారని టాక్ వినబడుతుంది. ఇదే జరిగితే, గౌతమ్ గంభీర్ కు షాక్ తగిలే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. టీమిండియా ఫాస్ట్ బౌలర్ మహమ్మద్ షమీ విపరీతమైన వేగంతో బౌలింగ్ చేస్తాడు. అదే సమయంలో వికెట్లు కూడా తీయడంలో దిట్ట. 2023 వన్డే వరల్డ్ కప్ సమయంలో లీడింగ్ వికెట్ టేకర్ గా మహమ్మద్ షమీ నిలిచాడు. ఆ తర్వాత గాయపడిన మహమ్మద్ షమీ జట్టుకు దూరమయ్యాడు. అప్పటినుంచి అతనికి సరిగ్గా బీసీసీఐ అవకాశాలు ఇవ్వడం లేదు. దీనికి ముఖ్య కారణం గౌతమ్ గంభీర్, అజిత్ అగార్కర్ అని సోషల్ మీడియాలో వార్తలు వస్తూ ఉంటాయి. అయితే ఇప్పుడు మహమ్మద్ షమీకి అవకాశం ఇవ్వాలని అనుకుంటున్నారు. చాలాకాలంగా పక్కనపెట్టిన షమీ విషయంలో బిసిసిఐ తాజాగా యూటర్న్ తీసుకున్నట్లు తెలుస్తోంది. 2027 వన్డే వరల్డ్ కప్ కోసం సెలక్టర్లు అతన్ని పరిశీలిస్తున్నారట. షమీ దేశ వాలి ప్రదర్శన అదుతేంగా ఉంది. పునరాగమనం దగ్గరలోనే ఉందని బీసీసీఐ వర్గాలు కూడా చెప్పినట్లు వార్తలు వస్తున్నాయి. న్యూజిలాండ్ సిరీస్ కు కూడా అతడు ఎంపిక చేసే అవకాశాలున్నాయి. గౌతమ్ గంభీర్ తో పాటు అగార్కర్ వద్దని ఎంత వాదించిన బీసీసీఐ అస్సలు వినిపించుకోవడంలేదట. వాళ్లను కాదని షమీని సెలెక్ట్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు. ఇప్పటివరకు 94 ఫస్ట్ క్లాస్ క్రికెట్ మ్యాచ్ లు ఆడిన మహమ్మద్ షమీ 339 వికెట్లు పడగొట్టాడు.

# కమిన్స్, హేజిల్‌వుడ్, టిమ్ డేవిడ్‌లకు చోటు

భారత్ - శ్రీలంక వేదికగా జరగనున్న టీ 20 వరల్డ్ కప్ ఆస్ట్రేలియా తమ జట్టును ప్రకటించింది. ఉపఖండ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని, స్పిన్ బౌలింగ్‌కు అధిక ప్రాధాన్యం ఇస్తూ సెలెక్టర్లు జట్టును రూపొందించారు. నెమ్మదైన పిచ్‌లు, టర్న్‌కు అనుకూలమైన పరిస్థితుల్లో రాణించేలా సమతూకంతో కూడిన స్క్వాడ్‌ను ఎంపిక చేసినట్లు స్పష్టంగా కనిపిస్తోంది.టీ20 అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన మిచెల్ స్టార్క్‌కు ప్రత్యామ్నాయాన్ని తీసుకోకపోవడం ఈసారి ఆస్ట్రేలియా వ్యూహంలో పెద్ద మార్పుగా భావిస్తున్నారు. మరోవైపు ఇటీవలే టీ20ల్లోకి అడుగుపెట్టిన కూపర్ కానొలీకి జట్టులో చోటు ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. ఇది స్పిన్‌కు తగిన ఆల్‌రౌండ్ ఎంపికలపై ఆస్ట్రేలియా దృష్టి పెట్టిందని సూచిస్తోంది.గాయాల నుంచి కోలుకున్న ప్యాట్ కమిన్స్, జోష్ హేజిల్‌వుడ్, టిమ్ డేవిడ్లకు సెలెక్టర్లు అవకాశం ఇచ్చారు. కమ్మిన్స్ ఈ నెలాఖరులో స్కాన్ చేయించుకోనుండగా, దాని ఫలితాల ఆధారంగా అతడి పూర్తి ఫిట్‌నెస్‌పై స్పష్టత రానుంది. హేజిల్‌వుడ్, టిమ్ డేవిడ్ ఇద్దరూ హ్యామ్‌స్ట్రింగ్ గాయాల నుంచి రికవరీ అవుతున్నారు.జట్టు ఎంపిక వెనుక ఉన్న ఆలోచనను సెలక్షన్ కమిటీ చైర్మన్ జార్జ్ బెయిలీ వివరించారు. "ఇటీవల టీ20 ఫార్మాట్‌లో జట్టుకు మంచి విజయ పరంపర ఉంది. శ్రీలంక, భారత్‌లో ఉండే విభిన్న పరిస్థితులకు తగిన సమతూకంతో జట్టును ఎంపిక చేశాం. కమిన్స్, హేజిల్‌వుడ్, టిమ్ డేవిడ్ ఫిట్‌నెస్ పరంగా మంచి దిశలో ఉన్నారు. వరల్డ్‌కప్‌కు వారు అందుబాటులో ఉంటారనే నమ్మకం మాకు ఉంది" అని బెయిలీ తెలిపారు. ఇది ప్రాథమిక స్క్వాడ్ మాత్రమేనని, అవసరమైతే జనవరి 31 వరకు మార్పులకు అవకాశం ఉందని కూడా స్పష్టం చేశారు. వరల్డ్ కప్‌కు ముందు పాకిస్తాన్‌తో జరిగే మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌కు జట్టును తర్వాత ప్రకటించనున్నట్లు తెలిపారు.ఆస్ట్రేలియా ఫిబ్రవరి 11న కొలంబోలో ఐర్లాండ్‌తో తొలి మ్యాచ్ ఆడుతుంది. ఫిబ్రవరి 13న జింబాబ్వేతో, ఫిబ్రవరి 16న కాండీలో శ్రీలంకతో, ఫిబ్రవరి 20న ఒమన్‌తో తలపడనుంది. గ్రూప్ దశ మ్యాచ్‌లన్నీ శ్రీలంకలోనే జరుగుతాయి. సూపర్ ఎయిట్‌కు అర్హత సాధిస్తే భారత్‌కు ప్రయాణించాల్సి ఉంటుంది.



టీ 20 వరల్డ్ కప్‌కు ఆస్ట్రేలియా జట్టు ప్రకటన
పేస్, స్పిన్ ఆల్‌రౌండర్లతో ఆసీస్ జట్టు
జనవరి 31 వరకు మార్పులకు అవకాశం

# విజయ్ హజారే ట్రోఫీ టోర్నీలో సత్తాచాటాలని చూస్తోన్న గిల్

టీమిండియా టెస్టు, వన్డే సారథి శుబ్‌మన్ గిల్ ఫాంలోకి వచ్చే టైం వచ్చేసిందా. సౌతాఫ్రికాతో ఇటీవల జరిగిన సిరీస్ లలో గిల్‌కు ఆశించిన స్థాయిలో ఆడలేదు. తమ మార్క్ బ్యాటింగ్ ఎక్కడా కూడా కనబడలేదు. అనంతరం గాయాల భారిన పడి రెండో టెస్టుతో పాటు వన్డే సిరీస్ మొత్తానికి దూరమయ్యాడు. ఆ తర్వాత కోలుకుని టీ20 సిరీస్‌కు వచ్చినా అతని బ్యాట్ నుంచి ఆశించిన స్కోర్ రాలేదు. దీంతో అతడ్ని పక్కనబెట్టారు. అయితే ఇప్పుడు మళ్లీ గిల్ ఫాంలోకి వచ్చే అవకాశం వచ్చింది. విజయ్ హజారే ట్రోఫీ తనకు వరంలా మారబోతుంది. విజయ్ హజారే ట్రోఫీ టోర్నీలో సత్తా చాటి తిరిగి ఫామ్‌లోకి రావాలని గిల్ భావిస్తున్నాడు. ఫాం కోల్పోయి అవకాశం కోసం ఎదురుచూస్తున్న స్టార్ ప్లేయర్లంతా విజయ్ హజారే ట్రోఫీలో రాణించి తిరిగి మైదానంలో అడుగుపెట్టాలని తహతహలాడుతున్నారు. ఇందులో భాగంగా రిషభ్ పంత్ ఢిల్లీ టీంకు సారథిగా ఉన్నాడు. ఇక నితీశ్ కుమార్ రెడ్డి ఆంధ్ర జట్టు కెప్టెన్‌గా ఉండగా.. రుతురాజ్ గైక్వాడ్ మహారాష్ట్ర, సరారేజ్ ఖాన్ ముంబై, దేవదత్ పడిక్కల్ కరా?టక తరఫున ఇప్పటికే తమ మార్క్ ప్రదర్శన ఇచ్చేస్తున్నారు. ఇక భారత బ్యాటింగ్ దిగ్గజాలు విరాట్ కోహ్లి ఢిల్లీ టీంకు, రోహిత్ శర్మ ముంబై తరఫున ఈ టోర్నీలో రెండేసి మ్యాచ్‌లు పూర్తి చేసుకున్నారు. అభిషేక్ శర్మ సైతం పంజాబ్ తరఫున బరిలోకి దిగాడు. మరోవైపు ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా కూడా విజయ్ హజారే ట్రోఫీలో ఆడుతున్నాడు. జనవరి 6,8వ తేదీల్లో గుజరాత్, సర్వీసెస్ జట్లతో జరిగే మ్యాచ్‌లలో సౌరాష్ట్రకు జడ్డూ ప్రాతినిధ్యం వహించనున్నాడు. ఇక కరా?టక తరఫున వికెట్ కీపర్ కేఎల్ రాహుల్ బరిలోకి దిగేందుకు సిద్ధమయ్యాడు. జనవరి 3, 6 తేదీల్లో త్రిపుర, రాజస్తాన్ జట్లతో ఆడబోతున్నాడు.న్యూజిలాండ్‌తో జరిగే వన్డే సిరీస్ లో కోహ్లి, రోహిత్, గిల్,జడేజా, కేఎల్ రాహుల్ బరిలో దిగనున్నారు. స్వదేశంలో కివీస్‌తో టీమిండియా మూడు వన్డే, ఐదు టీ20లు ఆడనుంది. జనవరి 11న గుజరాత్ లోని వడోదరా స్టేడియంలో తొలి వన్డే జరగబోతుంది.

# డేవిడ్ మిల్లర్ సిక్సర్ల వర్షం



కొత్త ఏడాది వేళ దక్షిణాఫ్రికా స్టార్ బ్యాటర్ డేవిడ్ మిల్లర్ సిక్సర్ల వర్షంతో అభిమానులను హుషారెత్తించారు. %ూూ%20 లీగ్ నాలుగో సీజన్‌లో భాగంగా జరిగిన ఉత్కంఠభరిత పోరులో పర్ల్ రాయల్స్ కెప్టెన్ డేవిడ్ మిల్లర్ అదుతే ఇన్నింగ్స్ ఆడి తన జట్టుకు ఈ సీజన్‌లో మొదటి విజయాన్ని అందించారు. సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్‌పై మిల్లర్ విధ్వంసం చూసి ఢిల్లీ క్యాపిటల్స్ (%ఐజ%) యాజమాన్యం పండగ చేసుకుంటోంది.ఐపీఎల్ టీమ్ సన్‌రైజర్స్ హైదరాబాద్ యజమాని కావ్య మారన్ జట్టు అయిన సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్‌తో జరిగిన ఈ మ్యాచ్‌లో డేవిడ్ మిల్లర్ విశ్వరూపం చూపాడు. ముందుగా బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ టీమ్ 150 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. లక్ష్య ఛేదనలో పర్ల్ రాయల్స్ టీమ్ కేవలం 35 పరుగులకే 4 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. మార్కో యాన్సెన్, అన్రిచ్ నోర్జే ధాటికి రాయల్స్ కుప్పకూలుతుందనుకున్న సమయంలో డేవిడ్ మిల్లర్ క్రీజులోకి వచ్చి మ్యాచ్ స్వరూపాన్నే మార్చేశారు.డేవిడ్ మిల్లర్ కేవలం 38 బంతుల్లోనే 71 పరుగులు(నాటౌట్) చేసి ప్రత్యర్థి బౌలర్లకు చుక్కలు చూపించాడు. మిల్లర్‌కు తోడుగా కీగన్ (45) నిలకడగా ఆడటంతో వీరిద్దరూ ఐదో వికెట్‌కు 114 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. మ్యాచ్ చివరి ఓవర్ వరకు వెళ్లినా, మిల్లర్ మరో 2 బంతులు మిగిలి ఉండగానే సిక్సర్‌తో జట్టును గెలిపించారు. ఈ మెరుపు ఇన్నింగ్స్ చూసిన ఢిల్లీ క్యాపిటల్స్ అభిమానులు సోషల్ మీడియాలో రచ్చ చేస్తున్నారు

. ఐపీఎల్ 2026 వేలంలో ఢిల్లీ కేవలం రూ. 2 కోట్ల బేస్ ప్రైస్‌కే మిల్లర్‌ను దక్కించుకోవడం విశేషం.ఈ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ ఓడిపోయినా, ఆ జట్టు బౌలర్ మార్కో యాన్సెన్ ఒక అరుదైన రికార్డు సృష్టించారు. %ూూ%20 చరిత్రలో 50 వికెట్లు తీసిన మొట్టమొదటి బౌలర్‌గా ఆయన నిలిచారు. అలాగే 19 ఏళ్ల కుర్రాడు నకోబాని మోకోనా 4 వికెట్లతో ఆకట్టుకున్నాడు.



# రషీద్ ఖాన్ కెప్టెన్సీలో వరల్డ్ కప్ కు అఫ్ఘాన్ సిద్ధం

ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచ కప్ 2026 కోసం అఫ్గానిస్థాన్ క్రికెట్ బోర్డు తమ సన్నాహకాలను ముమ్మరం చేసింది. స్టార్ స్పిన్నర్ రషీద్ ఖాన్ కెప్టెన్సీలో 15 మంది సభ్యులతో కూడిన జట్టును బోర్డు ఖరారు చేసింది. ఈ జట్టులో సీనియర్ ప్లేయర్లు అయిన గుల్బదిన్ నైబ్, ఫాస్ట్ బౌలర్ నవీన్ ఉల్ హక్ తిరిగి రావడం జట్టుకు పెద్ద బలాన్ని చేకూర్చింది.2024 టీ20 ప్రపంచ కప్‌లో అఫ్గానిస్థాన్ సంచలన ప్రదర్శనతో సెమీఫైనల్‌కు చేరుకుని చరిత్ర సృష్టించిన విషయం తెలిసిందే. ఆ మెగా టోర్నీలో ఆస్ట్రేలియా వంటి దిగ్గజ జట్లను ఓడించి ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచింది. అదే ఊపును 2026 టీ20 ప్రపంచ కప్‌లోనూ కొనసాగించి.. ఈ సారి టైటిల్ సాధించడమే లక్ష్యంగా రషీద్ సేన బరిలోకి దిగుతోంది. ఇదిలా ఉండగా.. భుజం గాయం కారణంగా జట్టుకు కొంతకాలం దూరమైన ఫాస్ట్ బౌలర్ నవీన్ ఉల్ హక్ తిరిగి జట్టులోకి రావడంతో పేస్ విభాగం బలోపేతమైంది. మరోవైపు మిడిలార్డర్‌లో స్థిరత్వాన్ని ఇచ్చేందుకు సీనియర్ ఆల్‌రౌండర్ గుల్బదిన్‌ను ఎంపిక చేశారు. ముజీబ్ ఉర్ రెహ్మాన్ రాకతో స్పిన్ విభాగం మరింత పదునుదేరింది. అయితే యువ స్పిన్నర్ ఘజన్‌ఫర్‌ను రిజర్వ్ ఆటగాడిగా ఎంపిక చేశారు. వికెట్ కీపర్ మహమ్మద్ ఇషాక్, యువ పేసర్ అబ్దుల్లా అహ్మద్‌జాయ్ తమ స్థానాలను నిలబెట్టుకున్నారు.అఫ్గానిస్థాన్ గ్రూప్-%ణ%లో ఉంది. ఈ గ్రూప్‌లో న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, యూఏఈ, కెనడా జట్లు ఉన్నాయి. ఫిబ్రవరి 8న చెన్నై వేదికగా న్యూజిలాండ్‌తో మొదటి మ్యాచ్‌లో తలపడనుంది. ప్రపంచ కప్‌నకు ముందు జనవరి 19 నుంచి 22 వరకు యూఏఈలో వెస్టిండీస్‌తో మూడు టీ20ల సిరీస్ ఆడనుంది.అఫ్గానిస్థాన్ జట్టు ఇదే:రషీద్ ఖాన్ (కెప్టెన్), రహమానుల్లా గుర్బాజ్, ఇబ్రహీం జద్రాన్, అజ్మతుల్లా ఒమర్జాయ్, మహమ్మద్ నబీ, గుల్బదిన్ నైబ్, నజీబుల్లా జద్రాన్, కరీం జనత్, నవీన్ ఉల్ హక్, ముజీబ్ ఉర్ రెహ్మాన్, ఫజల్ హక్ ఫారూఖీ, నూర్ అహ్మద్, మహమ్మద్ ఇషాక్, షాహిదుల్లా కమల్, అబ్దుల్లా అహ్మద్‌జాయ్.రిజర్వ్ ఆటగాళ్లు: ఏ.ఎమ్.ఘజన్‌ఫర్, ఇజాజ్ అహ్మద్‌జాయ్, జియా ఉర్ రెహ్మాన్ షరీఫీ.

# రిటైర్మెంట్ ప్రకటించే యోచనలో ఉస్మాన్ ఖవాజా

ఆస్ట్రేలియా క్రికెట్ జట్టులో తనదైన ముద్ర వేసిన సీనియర్ ఓపెనర్ ఉస్మాన్ ఖవాజా అంతర్జాతీయ క్రికెట్ నుంచి వైదొలగాలని యోచిస్తున్నారు. 2026 నాటికి ఆయన ఆట నుంచి విరామం తీసుకునే మొదటి ఆటగాడిగా నిలిచే అవకాశం ఉందని క్రీడా వర్గాల్లో జోరుగా చర్చ సాగుతోంది. వయసు రీత్యా, భవిష్యత్తు ప్రణాళికల దృష్ట్యా ఆయన ఈ నిర?యం తీసుకోబోతున్నట్లు సమాచారం. ఆస్ట్రేలియా టెస్ట్ క్రికెట్‌లో అత్యంత నమ్మకమైన ఓపెనర్‌గా పేరు తెచ్చుకున్న ఉస్మాన్ ఖవాజా కెరీర్ ముగింపు దశకు చేరుకున్నట్లు కనిపిస్తోంది. ప్రస్తుతం 37 ఏళ్ల వయసున్న ఖవాజా, రాబోయే ఏడాది లేదా రెండేళ్లలో తన అంతర్జాతీయ కెరీర్‌కు స్వస్తి పలకాలని భావిస్తున్నారు. ముఖ్యంగా 2026లో ఆయన రిటైర్మెంట్ ప్రకటించే అవకాశం ఉందని తాజా నివేదికలు సూచిస్తున్నాయి. ఖవాజా రిటైర్మెంట్ వెనుక ప్రధానంగా పెరుగుతున్న వయస్సు, ఫిట్‌నెస్ సమస్యలు ఉన్నాయి. గత కొన్ని ఏళ్లుగా ఆయన ఆస్ట్రేలియా తరఫున టెస్టుల్లో అదుతేమైన ప్రదర్శన ఇస్తున్నప్పటికీ, యువ ఆటగాళ్లకు అవకాశం ఇవ్వాలనే ఉద్దేశంతో ఆయన తప్పుకోవాలని చూస్తున్నారు. 2025-26లో జరిగే ప్రతిష్టాత్మక యాషెస్ సిరీస్ తర్వాత ఆయన ఆటకు వీడ్కోలు పలికే అవకాశం ఉంది.పాకిస్థాన్‌లో జన్మించి, ఆస్ట్రేలియా జాతీయ జట్టులో కీలక ఆటగాడిగా ఎదిగిన ఖవాజా ప్రయాణం ఎంతో మందికి సూర్తిదాయకం. టెస్టుల్లో 5000కు పైగా పరుగులు చేసిన ఆయన, క్లిష్ట పరిస్థితుల్లో జట్టును ఆదుకోవడంలో సిద్ధహస్తుడు. డేవిడ్ వార్నర్ రిటైర్మెంట్ తర్వాత ఆసీస్ బ్యాటింగ్ లైనప్‌కు ఆయనే ప్రధాన బలంగా నిలిచారు.ఖవాజా ఒకవేళ 2026 ప్రారంభంలోనే రిటైర్ అయితే, ఆస్ట్రేలియా మేనేజ్‌మెంట్ కొత్త ఓపెనర్ కోసం అన్వేషణ ప్రారంభించాల్సి ఉంటుంది.



# స్టన్నింగ్ లుక్!



కన్నడ రాకింగ్ స్టార్ యశ్ హీరోగా తెరకెక్కుతున్న భారీ చిత్రం ' టాక్సిక్ : ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్' ఇప్పటికే ఇండియన్ సినీ వర్గాల్లో భారీ ఆసక్తిని రేకెత్తిస్తోంది. 'కేజీఎఫ్' సిరీస్‌తో పాన్ ఇండియా స్థాయిలో స్టార్‌డమ్ అందుకున్న యశ్ చాలా గ్యాప్ తర్వాత చేస్తున్న సినిమా కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. మలయాళ దర్శకురాలు గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం సాధారణ మాస్ ఎంటర్‌టైనర్‌కు భిన్నంగా ఒక సాలిడ్ గ్యాంగ్‌స్టర్ డ్రామాగా తెరకెక్కుతోంది. "పిల్లల కోసం కథలు ఎన్నో వచ్చాయిఇది పెద్దలకు సందేశం ఇచ్చే కథ" అని యశ్ స్వయంగా చెప్పడం ఈ సినిమాపై క్యూరియాసిటీని మరింత పెంచింది. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా సాగుతుండగా ఉగాది పండుగ పురస్కరించుకుని 2026 మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ చేయాలని మేకర్స్ ప్లాన్. తాజాగా ఈ సినిమా నుంచి విడుదలైన నయనతార ఫస్ట్ లుక్ పోస్టర్ సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఇందులో నయనతార 'గంగ' అనే పాత్రలో కనిపించనున్నారు. ఒక భారీ క్యాసినో బ్యాక్‌డ్రాప్‌లో, మోడ్రన్ డ్రెస్సులో, చేతిలో గన్ పట్టుకుని, కళ్లలో తీక్షణతతో ఆమె కనిపిస్తున్న లుక్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఇప్పటివరకు నయనతార చేసిన పాత్రలకు భిన్నంగా, పవర్‌ఫుల్, డేంజరస్ షేడ్స్ ఉన్న క్యారెక్టర్‌గా గంగ పాత్రను డిజైన్ చేసినట్లు స్పష్టంగా కనిపిస్తోంది. ఈ పోస్టర్ విడుదలైన వెంటనే సోషల్ మీడియాలో ఫ్యాన్స్ నుంచి ప్రశంసల వర్షం కురిసింది. "లేడీ సూపర్ స్టార్ మరోసారి పవర్ చూపించింది", "టాక్సిక్‌లో నయన్ స్టన్నింగ్ లుక్" అంటూ కామెంట్లు వెల్లువెత్తుతున్నాయి."నయనతార స్టార్‌డమ్ గురించి అందరికీ తెలిసిందే. కానీ 'టాక్సిక్'లో ఆమె నటనలోని మరో కొత్త కోణాన్ని ప్రేక్షకులు చూడబోతున్నారు. షూటింగ్ జరుగుతున్న కొద్దీ గంగ పాత్ర ఆత్మకు, నయనతార వ్యక్తిత్వానికి చాలా దగ్గరి పోలికలు ఉన్నాయని నేను గమనించాను" అంటూ దర్శకురాలు గీతూ మోహన్ దాస్ చెప్పడాన్ని బట్టి చూస్తే గంగ పాత్ర ఎంత కీలకంగా ఉండబోతోందో అర్థమవుతోంది. బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ 'నాడియా' అనే పాత్రలో కనిపించనుండగా, హుమా ఖురేషి 'ఎలిజబెత్' పాత్రలో మెరవనున్నారు. ఇప్పటికే వీరిద్దరి ఫస్ట్ లుక్ పోస్టర్లు విడుదలై మంచి రెస్పాన్స్ తెచ్చుకున్నాయి. ఈ మూవీలో 'కాంతార' బ్యూటీ రుక్మిణి వసంత్ కూడా కీలక పాత్రలో నటిస్తోంది. అందరు హీరోయిన్‌లకు సమాన ప్రాధాన్యం ఉన్న కథగా 'టాక్సిక్' రూపొందుతోందన్న విషయం ఈ లుక్స్‌తో మరింత స్పష్టమైంది.టెక్నికల్‌గా కూడా 'టాక్సిక్' ఓ భారీ ప్రాజెక్ట్. ఈ సినిమాకు రవి బస్రూర్ సంగీతం అందిస్తుండగా, ఆయన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సినిమాకు ప్రధాన బలంగా నిలవనుందని అంచనాలు ఉన్నాయి.

# ప్రీ రిలీజ్ ఈవెంట్





తెలుగు సినీ పరిశ్రమలో మెగాస్టార్ చిరంజీవి పేరు వినిపిస్తేనే అంచనాలు ఆకాశాన్ని తాకుతాయి. దానికి తోడు సంక్రాంతి సీజన్‌లో సక్సెస్‌కు కేరాఫ్‌గా మారిన దర్శకుడు అనిల్ రావిపూడి కలిస్తే%ా% ఆ ప్రాజెక్ట్‌పై హైప్ ఏ స్థాయిలో ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఈ ఇద్దరి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'మన శంకర వర ప్రసాద్ గారు' ఇప్పటికే ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. చిరంజీవిని పూర్తిగా స్టైలిష్, మాస్ అవతార్‌లో చూపించేలా అనిల్ రావిపూడి రూపొందించిన ఈ సినిమా సంక్రాంతి రేసులో భారీ అంచనాల మధ్య నిలిచింది. మెగాస్టార్ క్రేజ్‌కు, అనిల్ రావిపూడి ట్రాక్ రికార్డుకు తోడు సంక్రాంతి సీజన్ కలిసి రావడంతో ఈ సినిమా రికార్డులు తిరగరాయడం ఖాయమని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. సినిమా విశేషాలకు వస్తే 'మన శంకర వర ప్రసాద్ గారు' జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా భారీ ఎత్తున విడుదలకు సిద్ధమవుతోంది. ఇప్పటికే విడుదలైన టీజర్లు, ట్రైలర్లు, ప్రమోషనల్ వీడియోలు సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతూ సినిమాపై అంచనాలను మరింత పెంచాయి. ముఖ్యంగా చిరంజీవిని యూత్‌ఫుల్‌గా, ఎనర్జిటిక్‌గా చూపించిన విధానం అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంది. అనిల్ రావిపూడి మార్క్ హ్యూమర్, ఫ్యామిలీ ఎంటర్‌టైన్‌మెంట్ ఎలిమెంట్స్‌తో పాటు మాస్ టచ్ ఈ సినిమాకు ప్రధాన బలంగా మారనున్నాయి.

ఈ సినిమా సక్సెస్‌లో పాటల పాత్ర కూడా కీలకంగా నిలిచింది. ఇప్పటికే విడుదలైన చిరంజీవి-నయనతార జోడీ సాంగ్స్ మెలోడీతో పాటు విజువల్‌గా ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. తాజాగా విడుదలైన 'మెగా విక్టరీ మాస్ సాంగ్' అయితే అభిమానుల్లో పూనకాలు తెప్పిస్తోంది. ఈ పాటలో మెగాస్టార్ చిరంజీవితో పాటు విక్టరీ వెంకటేష్ స్టెప్పులేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇద్దరు స్టార్ హీరోలు కలిసి డ్యాన్స్ చేయడం థియేటర్లలో విజిల్స్, కేకలు ఖాయమనేలా ఉంది. ఈ సాంగ్ విడుదలైన వెంటనే సోషల్ మీడియాలో వైరల్ అయి, సినిమా క్రేజ్‌ను మరో లెవల్‌కు తీసుకెళ్లింది. ఈ ఈవెంట్‌కు మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హాజరయ్యే అవకాశం ఉందన్న సమాచారం అభిమానుల్లో ఉత్సాహాన్ని మరింత పెంచుతోంది. మరోవైపు హైదరాబాద్‌లో గ్రాండ్ ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు ఏర్పాట్లు జరుగుతున్నట్లు తెలుస్తోంది. సినిమా జనవరి 12న విడుదల కానుండగా, జనవరి 7న ప్రీ రిలీజ్ ఈవెంట్ ప్లాన్ చేస్తున్నారన్న టాక్ ఉంది. అయితే దీనిపై మేకర్స్ నుంచి అధికారిక క్లారిటీ రావాల్సి ఉంది. మొత్తంగా చూస్తే చిరంజీవి%-%అనిల్ రావిపూడి కాంబినేషన్, పాటలకు వస్తున్న అద్భుతమైన స్పందన, భారీ ప్రమోషన్లు ఇవన్నీ కలిసి 'మన శంకర వర ప్రసాద్ గారు'ను సంక్రాంతి బాక్సాఫీస్‌లో టాప్ రేసర్‌గా నిలబెడుతున్నాయి.

# ఇదే నా ఐడీ



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న అప్‌కమింగ్ మూవీ ' ది రాజా సాబ్ 'పై అంచనాలు రోజు రోజుకూ పెరుగుతున్నాయి. ప్రభాస్ కెరీర్‌లో తొలిసారిగా హారర్ కామెడీ జానర్‌లో రూపొందు తున్న ఈ సినిమా ఇప్పటికే అభిమానుల్లో భారీ క్యూరియాసిటీని క్రియేట్ చేసింది. సంక్రాంతి కానుకగా 2026 జనవరి 9న వరల్డ్‌వైడ్ రిలీజ్‌కు సిద్ధమవుతున్న ఈ చిత్రానికి సంబంధించిన ట్రైలర్ 2.0ను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. దాదాపు 3 నిమిషాల 11 సెకన్ల నిడివితో వచ్చిన ఈ ట్రైలర్, గతంలో విడుదలైన ట్రైలర్‌ను మించి ఉందన్న టాక్ వినిపిస్తోంది. రొమాన్స్, కామెడీ, హారర్, ఫ్యామిలీ డ్రామా ఎలిమెంట్స్ అన్నింటినీ సమపాళ్లలో మిక్స్ చేస్తూ ట్రైలర్ ప్రేక్షకులను ఆకట్టుకునేలా రూపొందించారు.

ట్రైలర్ ప్రారంభం నుంచే మిస్టీరియస్ వాతావరణంతో కథలోకి లాగేస్తుంది. చీకటి లొకేషన్లు, భయాన్ని కలిగించే విజువల్స్, ఊహించని ట్విస్టులు హారర్ టోన్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేశాయి. అదే సమయంలో ప్రభాస్‌కు సంబంధించిన పవర్‌ఫుల్ ఎంట్రీలు, యాక్షన్ సన్నివేశాలు మాస్ ప్రేక్షకులకు పండుగలా మారాయి. ప్రభాస్ ఈ సినిమాలో ఇప్పటివరకు కనిపించని కొత్త లుక్‌లో కనిపించడం మరో హైలైట్‌గా నిలిచింది. ఆయన బాడీ లాంగ్వేజ్, డైలాగ్ డెలివరీ సినిమాపై ఆసక్తిని మరింత పెంచాయి. ముఖ్యంగా హారర్ సీన్స్‌లోని ఇంటెన్సిటీ, యాక్షన్ ఎపిసోడ్స్‌లో కనిపించే స్కేల్ ఈ సినిమాను పాన్ ఇండియా రేంజ్‌లో నిలబెడుతుందన్న సంకేతాలు ట్రైలర్ ద్వారానే స్పష్టంగా కని పిస్తున్నాయి.

ఇక ఈ ట్రైలర్ 2.0కి సంగీత దర్శకుడు ఎస్.ఎస్. తమన్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ కూడా ప్రధాన ఆకర్షణగా నిలిచింది. గతంలో రాజా సాబ్ ఫస్ట్ సింగిల్, తొలి ట్రైలర్ సమయంలో తమన్‌పై విమర్శలు వచ్చినా, ఈసారి మాత్రం ఆర్‌ఆర్‌తో అదరగొట్టాడని అభిమానులు

# బ్లాక్‌బస్టర్లు



టాలీవుడ్‌లో తక్కువ సమయంలోనే ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న యువ కథానాయికల్లో మీనాక్షి చౌదరి ముందుంటుంది. అందం, అభినయం, గ్లామర్‌ను సమతుల్యంగా ప్రదర్శిస్తూ గ్లామర్ రోల్స్‌తో పాటు కథా ప్రాధాన్యత ఉన్న పాత్రలను ఎంచుకుంటూ కెరీర్‌ను ముందుకు తీసుకెళ్తున్న ఈ హర్యానా బ్యూటీ ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉంది. నవీన్ పోలిశెట్టి సరసన ఆమె నటించిన ' అనగనగా ఒక రాజు ' సంక్రాంతికి విడుదల కానుంది. అలాగే అక్కినేని నాగచైతన్యతో కలిసి 'వృషకర్మ' అనే చిత్రంలోనూ ఆమె కీలక పాత్రలో నటిస్తోంది. ఈ ప్రాజెక్ట్‌లు మీనాక్షి స్టార్డమ్‌ను మరింత పెంచే అవకాశాలు ఉన్నాయని సినీ వర్గాలు భావిస్తున్నాయి. మీనాక్షి చౌదరి సినీ ప్రయాణం సాఫీగా మొదలవకపోయినా, ఆమె పట్టుదలే ఈ స్థాయికి తీసుకొచ్చింది. 'ఇచ్చట వాహనములు నిలుపరాదు' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన మీనాక్షికి తొలి సినిమా విజయం అందుకోలేకపోయినా, ఆమె నటనకు మంచి మార్కులు పడ్డాయి. అదే ఆమెకు అడవి శేష్ హీరోగా తెరకెక్కిన 'హిట్-2'లో అవకాశం తెచ్చిపెట్టింది. ఆ సినిమా సూపర్ హిట్ కావడంతో మీనాక్షి కెరీర్ ఒక్కసారిగా ట్రాక్‌లోకి వచ్చింది. ఆ తర్వాత ఆఫర్లు వరుసగా వచ్చాయి. 'గుంటూరు కారం', 'లక్కీ భాస్కర్', ' సంక్రాంతికి వస్తున్నాం ' వంటి సినిమాలు ఆమె ఖాతాలో భారీ విజయాలుగా నిలిచాయి. ముఖ్యంగా 'సంక్రాంతికి వస్తున్నాం'తో మీనాక్షి క్రేజ్ నెక్స్ట్ లెవల్‌కు వెళ్లింది.

ఇప్పుడు టాలీవుడ్‌లో సంక్రాంతి బ్యూటీగా మీనాక్షికి ప్రత్యేక గుర్తింపు ఏర్పడింది. గత రెండు సంక్రాంతుల్లో ఆమె నటించిన సినిమాలు బ్లాక్‌బస్టర్‌లుగా నిలవడం విశేషం. లాస్ట్ ఇయర్ సంక్రాంతికి విడుదలైన 'గుంటూరు కారం' భారీ వసూళ్లు సాధించగా, ఈ ఏడాది 'సంక్రాంతికి వస్తున్నాం' ఇండస్ట్రీ హిట్‌గా నిలిచింది. దీంతో మీనాక్షికి సంక్రాంతి సెంటిమెంట్ బలంగా కలిసొచ్చిందనే టాక్ ఇండస్ట్రీలో వినిపిస్తోంది. 2026 పొంగల్ రేసులో నయనతార, నిధి అగర్వాల్, పూజా హెగ్డే, శ్రీలీల వంటి స్టార్ హీరోయిన్లు పోటీ పడుతున్నా, సంక్రాంతి సెంటిమెంట్ పరంగా మీనాక్షి ముందంజలో ఉందన్న అభిప్రాయం బలపడుతోంది.

వచ్చే ఏడాది పొంగల్‌కు

# రంగం సిద్ధం!



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ , దర్శకుడు నాగ్ అశ్విన్ కాంబినేషన్‌లో తెరకెక్కిన విజువల్ వండర్ 'కల్కి 2898 ఏడీ' ఇండియన్ సినిమాను కొత్త స్థాయికి తీసుకెళ్లిన చిత్రం గా నిలిచింది. 2024 జూన్‌లో విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ సృష్టిస్తూ ప్రపంచవ్యాప్తంగా వెయ్యి కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. మైథాలజీ, సైన్స్ ఫిక్షన్‌ను మేళవించిన కథనం, హాలీవుడ్ స్థాయి విజువల్స్, భారీ స్టార్ క్యాస్ట్ ఈ సినిమాను ప్రత్యేకంగా నిలబెట్టాయి. ప్రభాస్‌తో పాటు అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, దీపికా పదుకొణె కీలక పాత్రల్లో నటించగా, విజయ్ దేవరకొండ, దుల్కర్ సల్మాన్, మృణాల్ ఠాకూర్ వంటి స్టార్లు గెస్ట్ అప్పీరెన్స్‌లతో మెరిశారు. ఈ చిత్రం ప్రభాస్ గ్లోబల్ స్టామినాను మరోసారి ప్రపంచానికి చాటిచెప్పిందని ట్రేడ్ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి.

ఇప్పుడు ఈ బ్లాక్‌బస్టర్‌కు సీక్వెల్‌గా రాబోతున్న 'కల్కి పార్ట్-2'పై అంచనాలు అమాంతం పెరిగిపోయాయి. మొదటి భాగం ముగిసిన విధానం చూసిన ప్రేక్షకులు రెండో భాగం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజా సమాచారం ప్రకారం, వచ్చే ఏడాది ఫిబ్రవరి నెల నుంచి కల్కి 2 షూటింగ్ ప్రారంభం కానుందని టాక్. ముఖ్యంగా ఈ పార్ట్‌లో కమల్ హాసన్ వర్సెస్ ప్రభాస్ మధ్య జరిగే యుద్ధం కీలకంగా ఉండబోతుందని ఫిలింనగర్ వర్గాలు చెబుతున్నాయి. ఈ ఎపిక్ వార్ సీక్వెన్స్ కోసం దర్శకుడు నాగ్ అశ్విన్ భారీ షెడ్యూల్‌ను ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. దీనికోసం ప్రత్యేకంగా సెట్లు, విజువల్ ఎఫెక్ట్స్‌పై భారీగా ఖర్చు చేయనున్నారని సమాచారం.

ప్రస్తుతం ప్రభాస్ వరుస భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. ముందుగా ఆయన నటించిన 'ది రాజా సాబ్' సినిమా సంక్రాంతి కానుకగా 2026 జనవరి 9న విడుదలకు సిద్ధమవుతోంది. మారుతి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ హారర్ కామెడీపై ఇప్పటికే భారీ అంచనాలున్నాయి. రాజా సాబ్ విడుదలైన వెంటనే ప్రభాస్ కల్కి 2 షూటింగ్‌లో పాల్గొనేలా షెడ్యూల్ సిద్ధమవుతున్నట్లు టాక్. ప్రస్తుతం సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'స్పిరిట్' షూటింగ్‌లో ఉన్న ప్రభాస్, కల్కి 2 ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకుని స్పిరిట్‌కు కొద్ది రోజుల బ్రేక్ ఇచ్చి నాగ్ అశ్విన్ సెట్స్‌లో అడుగుపెట్టనున్నారని సమాచారం. దీనికి సందీప్ రెడ్డి వంగా కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది.ఇదిలా ఉండగా, కల్కి 2కి సంబంధించిన హీరోయిన్ అంశం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. మొదటి భాగంలో కీలక పాత్రలో నటించిన దీపికా పదుకొణెను సీక్వెల్ నుంచి తప్పిస్తున్నట్లు నిర్మాణ సంస్థ వైజయంతీ మూవీస్ ప్రకటించినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఇటీవల తల్లి అయిన దీపిక, షూటింగ్ డేట్స్ విషయంలో కఠినమైన షరతులు విధించడంతో నిర్మాతలు ఈ నిర్ణయం తీసుకున్నారన్న ప్రచారం సాగుతోంది.

అంతేకాదు ఇప్పటికే 'స్పిరిట్' ప్రాజెక్ట్ నుంచి కూడా దీపిక వైదొలగిన నేపథ్యంలో, ఇప్పుడు కల్కి 2 నుంచి ఆమె తొలగింపుపై చర్చ జోరుగా సాగుతోంది. దీపిక ప్లేస్‌లో ఎవరు వస్తారన్నదే ప్రస్తుతం సినీ వర్గాల్లో ప్రధాన చర్చ. ఈ పాత్ర కోసం అనుష్క శెట్టి, ప్రియాంక చోప్రా, సాయిపల్లవి పేర్లు వినిపిస్తున్నాయి. హీరోయిన్ విషయమై త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని టాక్. మొత్తంగా చూస్తే కల్కి 2 అప్‌డేట్స్ డార్లింగ్ ఫ్యాన్స్‌కు పూనకాలు తెప్పించేలా ఉన్నాయని చెప్పొచ్చు.

Udayam :- printed.Editor ,Pblished and owendBy M.chandrasekher.plat no12journalistcolany.near B.t.r.Nagar.vartha office Back said k.g.Road.kurnool.andrapradesh.pin518001.Printed At Uttejitha printers.Kurnool.Ap cell.9000313849. RNI Aptel2015/62159.